


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 111, పేజీలు - 08

శుక్రవారం, సెప్టెంబర్ 26, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## బీసీలకు 42% రిజర్వేషన్లతో

# సమరానికి రంగం సిద్ధం

### – ఏ క్షణమైనా జీవో జారీ.!

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అత్యంత వేగవంతమైన, పక్కా వ్యూహంతో ముందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమైన అంశం అంటే, వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక జీవోను గురువారం లేదా శుక్రవారం విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ నిర్ణయంతో గత కొంతకాలంగా అనిశ్చితిలో ఉన్న స్థానిక సంస్థల సమరానికి ఎట్టకేలకు రంగం సిద్ధమైనట్టే.

#### జీవో జారీలో పక్కా వ్యూహం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రత్యేక ఉత్తర్వును విడుదల చేయాలని ప్రభుత్వం కసరత్తు కొనసాగిస్తోంది. ఈ జీవో విడుదలైన వెంటనే, ఎన్నికల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామంటూ ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయనుంది. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం ఆగమేఘాలపై ఎన్నికల షెడ్యూల్‌ను జారీ చేసే అవకాశాలు ఉన్నాయని, ఆ మరుసటి రోజే నోటిఫికేషన్ కూడా వెలువడవచ్చునని తెలుస్తోంది. ఈ జీవో జారీలో ఒక కీలకమైన ప్రక్రియ ఇమిడి ఉంది. ముందుగా, విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమశాఖ లేదా ప్రణాళిక శాఖ ఒక జీవోను జారీ చేసే అవకాశం ఉందని సమాచారం. ఆ తర్వాతే, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించిన జీవోను ఇవ్వాల్సి ఉంటుందని తెలుస్తోంది. అయితే, ఈ రెండు జీవోలు కూడా వెంటవెంటనే వెలువడే అవకాశాలను కొట్టిపారేయలేమని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన ఈ ఉత్తర్వులను 2018 పంచాయతీరాజ్ చట్టంలో చేసిన సవరణలకు అనుగుణంగా ప్రభుత్వం విడుదల చేయనుంది.

#### పకడ్బందీగా రిజర్వేషన్ల ప్రక్రియ

ఈ ఎన్నికల సన్నాహాల్లో రిజర్వేషన్ల ఖరారును అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని చూస్తున్నారు. వార్డు సభ్యుల



స్థానం నుంచి జడ్పీ చైర్‌పర్సన్ వరకు అన్ని స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించే సీట్లను ఆయా సామాజిక వర్గాల జనాభా శాతాన్ని బట్టి ఇప్పటికే ఖరారు చేశారు.

#### ఈ ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు

1. రిజర్వేషన్ల ఖరారు సమీక్ష: రిజర్వేషన్ల

2లో..

## మిగ్-21 విమాన స్థానంలో తేజస్ జెట్‌లు

### – హెచ్‌ఏఎల్‌తో రక్షణ శాఖ ఒప్పందం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆపరేషన్ సింధూర్ లో ఎదురైన అనుభవాల నేపథ్యంలో రాబోయే పదేళ్లలో దేశ రక్షణ కోసం కేంద్రం తాజాగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రష్యా నుంచి క్షిపణి రక్షణ వ్యవస్థల సరఫరా కోసం ఒప్పందాలు చేసుకుంది. దీనికి కొనసాగింపుగా ఇప్పుడు తేలిక పాటి యుద్ధ విమానాల సరఫరా కోసం హిందుస్థాన్ ఏరోనాటిక్స్

2లో..

## డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ కొత్త రూల్స్

### – 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న నిబంధనలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక చర్యలు చేపట్టింది. ఆన్‌లైన్ లావాదేవీల నిర్ధారణకు సంబంధించిన నూతన మార్గదర్శకాల ముసాయిదాను గురువారం

2లో..




## కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై

# సీబీఐ సమాచార సేకరణ

### – విచారణ డ్యూటీ ఎక్కిన దర్యాప్తు సంస్థ




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయ వివాదాలకు కేంద్రంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు మరోసారి హాట్ డిబేట్‌గా మారబోతోంది. ప్రాజెక్టులో జరిగిన అక్రమాల నిగ్గు తేల్చేందుకు సీబీఐ రంగంలోకి దిగింది. ఈ కేసులో ప్రాథమిక సమాచారాన్ని సేకరిస్తోంది. ఈ కేసులో కీలకంగా భావించే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను, ఇతర వివరాలను తెప్పించుకుంటోంది. ఆలస్యమవుతుందని అనుకున్న విచారణ ఇప్పుడు

2లో..

## తెలంగాణలో భారీ వర్షాలు

### – కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రానున్న రెండు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు.

2లో..

# తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్

### – ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు

- తిరుమలలో రూ.102 కోట్లతో నిర్మించిన వేంకటాద్రి నిలయం ప్రారంభం
- ఒకేసారి 4 వేల మంది భక్తులకు ఉచిత వసతి కల్పించేలా నిర్మాణం
- టెక్నాలజీతో క్యూలైన్ల నిర్వహణకు సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు
- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- గంటకు 5500 మందికి దర్శనం కల్పించాలని అధికారులకు సీఎం ఆదేశం
- ప్రసాదం తయారీలో నాణ్యత పెంచేందుకు ఏఐ ఆధారిత యంత్రాల వినియోగం



తిరుమల (ప్రశ్న న్యూస్) కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భారీ శుభవార్త అందించింది. సామాన్య భక్తుల వసతి కష్టాలను తీర్చేందుకు, దర్శన సమయాన్ని తగ్గించేందుకు వీలుగా చేపట్టిన రెండు కీలక ప్రాజెక్టులు గురువారం ప్రారంభమయ్యాయి. రూ.102 కోట్ల వ్యయంతో నిర్మించిన బృహత్తర వసతి సముదాయం 'వేంకటాద్రి నిలయం' (పీఏసీ-5), క్యూలైన్ల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన అత్యాధునిక 'సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీ) లను భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి లాంఛనంగా ప్రారంభించారు.

#### ఒకేసారి 4 వేల మందికి ఉచిత బస

ముందస్తు రిజర్వేషన్ లేకుండా

2లో..

## అప్పుడు ప్రజాస్వామ్యం కోసం

# పోరాడిన వారిపై కేసులు

### – నేనే మొదటి బాధితుడిని



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత పాలకుల హయాంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, కేసులు, నేరస్థులకు అండగా నిలిచిన పరిస్థితులపై గట్టిగా మండిపడ్డారు. తాను, ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు అందరూ గత ప్రభుత్వ అరాచకాలకు బలయ్యారని, కేసుల వలయంలో ఇరుక్కుపోయారని గుర్తు చేశారు.

#### ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారిపై కేసులు

ముఖ్యమంత్రి మాట్లాడుతూ "గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారు. ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడిపై అత్యాచార యత్నం కేసు కూడా పెట్టారు. గత పాలకుల ఆరాచకాలకు నేను మొదటి బాధితుడిని. నా మీద 17 కేసులు పెట్టారు. ఇది అరాచకానికి పరాకాష్ట" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర చేసిన మంత్రి లోకేశ్ మీద కూడా కేసులు పెట్టారని గుర్తు చేశారు. అంగళ్లులో తనపై దాడి చేసి, మళ్లీ తనపైనే కేసులు పెట్టారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు కట్ చేసి వేధించారు" అని దుయ్యబట్టారు.

#### నేతలపై దమనకాండ

ఆ సమయంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర,

2లో..

## ఫార్ములా ఈ-రేసు కేసులో

# కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు

- కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరిన ప్రభుత్వం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి రాజ్‌భవన్‌కు చేరిన దస్త్రం
- ఫైల్‌పై న్యాయనిపుణుల అభిప్రాయం కోరుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ


హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైన ఫార్ములా ఈ-రేసు కేసు వ్యవహారం కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌ను కోరింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి సంబంధిత దస్త్రం రాజ్‌భవన్‌కు చేరినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఫైల్‌ను అందుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, దీనిపై న్యాయపరమైన

2లో..



## మెగా డీఎస్సీ విజేతలకు నియామకపత్రాలు అందజేత

- సచివాలయం సమీపంలో ఓ వేడుకలా కార్యక్రమం
- ఇకపై ప్రతి ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన
- 150 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేసిన మంత్రి లోకేశ్ బృందానికి అభినందనలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఇక నుంచి ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిరుద్యోగులు, ఈ ఏడాది డీఎస్సీలో క్వాలిఫై కాని వారంతా ప్రిపేర్ అవుతూ ఉండాలని సూచించారు. ఇకపై క్రమం తప్పకుండా డీఎస్సీ నిర్వహిస్తామని దాని కోసం ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నారా లోకేశ్ కు సీఎం చంద్రబాబు చెప్పారు. మెగా డీఎస్సీలో విజేతలకు ఉపాధ్యాయ పోస్టుల నియామక పత్రాలను జారీ చేసే కార్యక్రమం గురువారం రాష్ట్ర సచివాలయం సమీపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.
డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. అన్ని జిల్లాల నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు కొత్తగా రిక్రూట్ అయిన టీచర్లు కుటుంబ సభ్యులతో సహా తరలి వచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టాను. అవినీతి లేకుండా పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టాం, టీచర్ల నియమించాం. 150 రోజుల్లో ఈ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టిన మంత్రి నారా లోకేశ్ బృందాన్ని అభినందిస్తున్నాను. ఇక టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న ఉపాధ్యాయులను అభినందిస్తున్నాను. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా బాబు ష్యూరిటీ, జాబు గ్యారెంటీ అని చెప్పాను దాన్ని నిజం చేస్తున్నాం. రూ. 10

2లో..

## తెలంగాణలో కొత్త లిక్కర్ షాపులకు నోటిఫికేషన్

### – రుసుము రూ. 3 లక్షలకు పెంపు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల ఏర్పాటుకు రేపటి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్రంలో మద్యం దుకాణాల కేటాయింపు మరియు షెడ్యూల్‌కు సంబంధించిన మార్గదర్శకాలను ఎక్సైజ్ శాఖ జారీ చేసింది. రెండేళ్ల కాలపరిమితితో కూడిన

2లో..

## ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో

### – తప్పుకున్న ఎల్ అండ్ టీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోనుంది. ఈ క్రమంలోనే ఎల్‌టీఎంఆర్‌హెచ్‌ఎల్‌కు ఉన్న రూ. 13,000 కోట్ల రుణాన్ని ప్రభుత్వం స్వాధీనం చేయనుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1 వ్యవస్థను ప్రభుత్వానికి అప్పగించడానికి ఎల్ అండ్ టీ సంసిద్ధతను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మూడు కారిడార్లలో విస్తరించి ఉన్న 69.2 కి.మీ. నెట్‌వర్క్‌ను కేంద్రం లేదా రాష్ట్రం స్వాధీనం

2లో..

ప్రజాప్రశ్న

హైదరాబాద్ శుక్రవారం 26, సెప్టెంబర్ 2025

## బీసీలకు 42% రిజర్వేషన్లతో

# సమరానికి రంగం సిద్ధం

ఖరారులో ఏమైనా తప్పొప్పులు ఉంటే సరిచూసుకునేందుకు బుధవారం వరకు జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

2. వివరాల పరిశీలన: ఆ మేరకు కలెక్టర్లు ఖరారైన రిజర్వేషన్లు, జనాభా, సామాజిక వర్గాల వివరాలను మరోసారి పరిశీలించారు.

3. గోప్యత, నివేదన: ఈ వివరాలన్నింటినీ సీల్డ్ కవర్లలో భద్రపరిచి ఉంచగా, ఒక సెట్‌ను బుధవారం రాత్రి ప్రభుత్వానికి అందజేశారు.

4. అధికారుల కసరత్తు: ఈ అందిన సమాచారాన్ని పంచాయతీరాజ్ శాఖ క్రోడీకరించి, గురువారం సాయంత్రానికి సమగ్ర నివేదికలను ప్రభుత్వానికి అందించనుంది.

5. అధికారిక పర్యవేక్షణ: బుధవారం సచివాలయంలోని పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో పీఆర్‌ఆర్‌డీ డైరెక్టర్, ఇతర అధికారులు జీవో జారీకి అవసరమైన కసరత్తును నిర్వహించారు. అంతకుముందు జిల్లా స్థాయిలో జరిగిన రిజర్వేషన్ల ఖరారు కసరత్తును కూడా సీఎస్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి, పీఆర్‌ఆర్‌డీ డైరెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షించినట్లు తెలుస్తోంది.రిజర్వేషన్ల గణాంక వివరాలు: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ఆధారంగా ఖరారు చేశారు. అయితే, బీసీ రిజర్వేషన్లను కులగణన (ఎస్‌ఈఈఈపీసీ) సర్వే 2024 ప్రకారం పూర్తి చేశారు. అంతేకాకుండా, షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ సీట్లన్నీ కూడా ఎస్టీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా, మొత్తం సీట్లలో 50 శాతానికి తగ్గకుండా చేశారు. అన్ని కేటగిరీలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయడం జరిగింది.

### ఎన్నికల యంత్రాంగం రెడీ

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన లాజిస్టికల్ ఏర్పాట్లను ముమ్మరం చేయడం ప్రభుత్వ వ్యూహంలో అత్యంత కీలక భాగం. ఇది యంత్రాంగం సంసిద్ధతను తెలియజేస్తుంది:

1. కేంద్రాల సంసిద్ధత: గ్రామ, మండల, జడ్పీటీసీ వారీగా పోలింగ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వివరాలను సిద్ధం చేశారు.

2. అధికారుల నియామకం: ఆయా కేంద్రాలకు అవసరమైన రిటర్నింగ్ అధికారులు (%=ఆ%), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సామగ్రి, మరియు యంత్రాంగానికి సంబంధించిన జాబితాలు కూడా సిద్ధమయ్యాయి.

3. శిక్షణ సూచనలు: ఎన్నికల నిర్వహణకు అవసరమైన శిక్షణకు సిద్ధంగా ఉండాలంటూ పంచాయతీరాజ్ శాఖ నుంచి జిల్లా కలెక్టర్లకు, ఎంపీడీవోలు సహా ఇతర అధికార యంత్రాంగానికి బుధవారం సాయంత్రం సందేశాలు వెళ్లాయి.

4. సామగ్రి పంపిణీ: గ్రామాల వారీగా అవసరమైన బ్యాలెట్ బాక్సులు, అత్యవసరం కోసం వినియోగించే బాక్సులను కూడా ఇప్పటికే మండలాలకు చేరవేశారు.

5. బ్యాలెట్ పత్రాలు: నమూనా బ్యాలెట్ పత్రాలు కూడా మండలాలకు చేరాయని, నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యాక, ఖరారైన అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల ప్రకారం బ్యాలెట్ పత్రాలను ముద్రించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమగ్ర సన్నాహాలు, ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే, నిమిషాల వ్యవధిలో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాయి.

### - కోర్టు గడువు - ప్రభుత్వం పరుగు

స్థానిక సంస్థల ఎన్నికలను ఈ నెలాఖరుకల్లా (సెప్టెంబర్ 30లోగా) నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం అత్యంత వేగంగా రిజర్వేషన్ల జీవోను విడుదల చేసేందుకు కసరత్తు చేస్తోంది. అయితే, న్యాయస్థానంలో బీసీలకు 42 శాతం జీవో నిలబడకపోయినా, లేదా ఇతర ఆటంకాలు ఏవైనా ఎదురైనా ఎన్నికలు ఆగే అవకాశం ఉందని కొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు, ఎన్నికల నిర్వహణకు జరుగుతున్న కసరత్తు, రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టుకు తెలియజేసి, ఎన్నికల నిర్వహణకు మరింత గడువు అంటే నవంబర్ ఆఖరులోగా నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి కోరే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల ప్రజలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కేంతవరకు అందరూ కలిసి కాపలా కాద్దామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఇప్పటికే సభలో ప్రకటించారు.

### తొలుత ఏ ఎన్నికలు.?

స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని వ్యవహారాలు పూర్తి కావడంతో, మొదట ఏ ఎన్నికలు నిర్వహిస్తారు అనే చర్చ తెరపైకి వచ్చింది. అధికార వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని, ఆ తరువాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారని పేర్కొంటున్నారు. మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, సర్పంచ్ ఎన్నికలు రెండు దశల్లో ఉండొచ్చనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడా, తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించి, ఆ తర్వాత రెండో దశలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించిన ఆనవాయితీని ఇక్కడ అధికార వర్గాలు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా అదే ఆనవాయితీని కొనసాగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యేక జీవో విడుదలైన అనంతరం, ఏ ఎన్నికలు మొదట నిర్వహిస్తారనే దానిపై ప్రభుత్వం నుంచి మరింత స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

### క్షేత్రస్థాయిలో పెరిగిన 'లోకల్ జోష్'

ప్రభుత్వం స్థానిక ఎన్నికల సమరానికి రంగం సిద్ధం చేస్తుండడంతో, క్షేత్రస్థాయిలో ఎన్నికల జోష్ మొదలైంది. ఎన్నికల్లో పోటీ చేయాలని ఆసక్తిగా ఉన్న ఆశావహులు ఇప్పుడు రిజర్వేషన్ల ఖరారు అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తమ గ్రామం, మండలంలో ఏ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లను కేటాయించారనే వివరాలను తెలుసుకునేందుకు మండల అధికారుల నుంచి జిల్లా అధికారుల వరకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. గతంలో ఉన్న రిజర్వేషన్లు ఈ దఫా మారబోతున్నాయనే అంచనాలతో, ఎవరికివారు తమకు ఈసారి అవకాశం వస్తుందో, రాదోనంటూ లెక్కలు వేసుకుంటున్నారు. మొత్తంమీద, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ కానున్న ఈ జీవో, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు గట్టి పునాది వేయనుంది. పకడ్బందీ వ్యూహం, సాంకేతిక సంసిద్ధత, వేగవంతమైన నిర్ణయాత్మకతతో ప్రభుత్వం ముందుకు కదులుతోంది. ఈ స్థానిక సమరం రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించనుంది.

## తెలంగాణలో కొత్త లిక్కర్

# షాపులకు నోటిఫికేషన్

లైసెన్సుల జారీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది.టెండర్లలో మద్యం దుకాణం దక్కించుకున్న వారికి ఎక్సైజ్ శాఖ రెండేళ్ల కాలానికి కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. ఈ లైసెన్సులు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు చెల్లుబాటు అవుతాయి. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుమును రూ. 3 లక్షలుగా నిర్ణయించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు మద్యం దుకాణాలు పొందడానికి అనర్హులు.ఎస్సీ, ఎస్టీ, మరియు గీత కార్మికులకు కేటాయించే దుకాణాలను జిల్లా కలెక్టర్లు ఈ నెల 25న డ్రా పద్ధతిలో ఎంపిక చేస్తారు. రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాల్లో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. ఈ నెల 26 నుంచి అక్టోబర్ 18 వరకు కొత్త దుకాణాల లైసెన్స్‌ల జారీకి దరఖాస్తులను స్వీకరిస్తారు. అక్టోబర్ 23న కొత్త దుకాణాల కేటాయింపునకు సంబంధించి డ్రా ప్రక్రియ నిర్వహిస్తారు. ఈ డ్రాలో దుకాణాల లైసెన్స్ పొందినవారు మొదటి దఫా చెల్లింపును అక్టోబర్ 23 నుంచి 24 మధ్య చెల్లించవలసి ఉంటుంది. లైసెన్స్ ఫీజును మొత్తం ఆరు విడతలుగా చెల్లించే అవకాశం కల్పించారు. గతంలో మద్యం దుకాణాల దరఖాస్తు రుసుము రూ. 2 లక్షలుగా ఉండగా, ఈసారి దానిని రూ. 3 లక్షలకు పెంచారు.

# ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో

చేసుకోవాలని కోరుతూ కంపెనీ ఇటీవల కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ఎల్ అండ్ టీ ఒక లేఖను కూడా రాసింది. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సీనియర్ అధికారులతో కలిసి ఎల్ అండ్ టీ గ్రూప్ సీఎండీ ఎస్‌ఎన్ సుబ్రహ్మణ్యన్, సంస్థ సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి ముందుకు సాగే మార్గం గురించి చర్చించారు.హైదరాబాద్ మెట్రో ఫేజ్-1ను టేకోవర్ చేసుకోనున్న తెలంగాణ సర్కార్, ఎల్ అండ్ టీకి ఈక్విటీ సెటిల్‌మెంట్‌గా రూ. 2,000 (వన్ టైమ్) కోట్లు చెల్లించనున్నట్టుగా సమాచారం. దీంతో హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణ నుంచి ఆ సంస్థ వైదొలగనుంది. అయితే ఈ ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణను ప్రాసెస్ చేయడానికి మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎందుకంటే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2లో ఈక్విటీ భాగస్వామిగా పాల్గొనడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే. అలాగే అప్పుల భారం పెరుగుతోందని, హైదరాబాద్ మెట్రో ఫేజ్-1ను తాము నిర్వహించే పరిస్థితి ఇక లేదని స్పష్టం చేసింది. మెట్రో మొదటి దశలోని తమ ఈక్విటీ వాటాను కేంద్రం లేదా రాష్ట్రానికి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ మొదటి దశను ఎల్ అండ్ ⁻ గ్రూప్ నుండి స్వాధీనం చేసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అంగీకరించింది.

# మిగ్-21 విమాన స్థానంలో తేజస్ జెట్‌లు

లిమిటెడ్ తో మరో కీలక ఒప్పందం చేసుకుంది. రక్షణశాఖ గురువారం 97 తేలికపాటి యుద్ధవిమానాలు (తేజస్ ఎంకే1ఏ)ల సరఫరా కోసం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తో రూ.62370 కోట్ల భారీ ఒప్పందం చేసుకుంది. ఇందులో 68 ఫైటర్ జెట్లతో పాటు 29 రెండు సీట్ల విమానాలు కూడా ఉన్నాయి. 2027-28 మధ్య వీటి పంపిణీని హెచ్ఏఎల్ ప్రారంభిస్తుంది. ఆరేళ్లలో మొత్తం 97 ఎయిర్ క్రాఫ్ట్ లను రక్షణశాఖకు పంపిణీ చేస్తుంది. ఈ విమానాలకు 64 శాతం దేశీయంగా తయారైన పరికరాల్ని వాడబోతోంది.ఆత్మనిర్భర్ కార్యక్రమానికి ఊతమిచ్చేలా ఈ ఎయిర్ క్రాఫ్ట్ ల్లో దేశీయంగా తయారైన ఉత్తమ్ యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ యారే రాడార్, స్వయం రక్ష కవచ్, కంట్రోల్ సర్ఫేస్ యాక్టివేటర్స్ ను వాడబోతున్నారు. అలాగే ఈ విమానాల్లో వాడే జీఈ-404 ఇంజన్లను సైతం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఇప్పటికే ఓ దశలో సమకూర్చుకుంది. గాల్లోనే విమానాలకు ఇంధనం నింపుకునేలా వీటికి రూపకల్పన చేస్తున్నారు. హెచ్ఏఎల్ నాసిక్ డివిజన్ ఈ యుద్ధవిమానాల తయారీలో పాలుపంచుకోనుంది. ఆపరేషన్ సింధూర్ లో ఎదురైన అనుభవాలతో కేంద్రం విదేశాల నుంచి ఎదురయ్యే ముప్పును ముందుగానే గుర్తించే పరికరాలతో పాటు ఇతర ఆయుధ వ్యవస్థల్ని సమకూర్చుకుంటోంది. వీటికి అదనంగా యుద్ధ విమానాల సంఖ్యను కూడా పెంచుతోంది. ఇందుకోసం భారీ ఎత్తున బడ్జెట్లను కేటాయిస్తోంది.అదే సమయంలో వీటిని విదేశాల నుంచి కొనుగోలు చేయడం కంటే ఆత్మనిర్భర్ కార్యక్రమం కింద దేశీయంగా ఉన్న కంపెనీలు తయారు చేసి ఇచ్చేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగానే హెచ్ఏఎల్ కు ఇంత భారీ ఆర్డర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ కొత్త రూల్స్

విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనలు 2026, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే, ప్రస్తుతం అందరూ ఉపయోగిస్తున్న ఎస్ఎంఎస్ ఆధారిత ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) విధానాన్ని మాత్రం తొలగించడం లేదని ఆర్బీఐ స్పష్టం చేయడం గమనార్హం. ఈ కొత్త మార్గదర్శకాల ప్రధాన ఉద్దేశం, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా చెల్లింపుల వ్యవస్థలో నూతన భద్రతా పద్ధతులను ప్రోత్సహించడమేనని ఆర్బీఐ తెలిపింది. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఈ ముసాయిదాను రూపొందించినట్లు పేర్కొంది. ప్రస్తుతం ఉన్న రెండు దశల అథెంటికేషన్ విధానం యథాతథంగా కొనసాగుతుందని, అయితే ఎస్ఎంఎస్ ఓటీపీతో పాటు ఇతర ఆధునిక టెక్నాలజీలను కూడా వినియోగించుకునే స్వేచ్ఛను బ్యాంకులకు, ఆర్థిక సంస్థలకు కల్పించినట్లు వివరించింది. ఆర్బీఐ నిబంధనల ప్రకారం, ఇకపై ప్రతి డిజిటల్ లావాదేవీకి తప్పనిసరిగా రెండు వేర్వేరు అథెంటికేషన్ పద్ధతులు ఉండాలి. వాటిలో కనీసం ఒకటి, ఆ లావాదేవీకి మాత్రమే ప్రత్యేకంగా డైనమిక్‌గా క్రియేట్ కావాలి. ఒకవేళ ఒక భద్రతా ఫ్యాక్టర్ హ్యాకర్ల చేతికి చిక్కినా, రెండోది సురక్షితంగా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని ఆర్బీఐ స్పష్టం చేసింది. అంతేకాకుండా, విదేశాల్లో కార్డును భౌతికంగా ఉపయోగించకుండా చేసే నాన్-రికరింగ్ లావాదేవీల విషయంలో, అవతలి వైపు నుంచి అభ్యర్థన వస్తే తప్పనిసరిగా అదనపు అథెంటికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కార్డు జారీ సంస్థలను ఆదేశించింది. మోసాల తీవ్రతను బట్టి, కనీస రెండు దశల అథెంటికేషన్‌కు మించి అదనపు భద్రతా తనిఖీలను కూడా చేపట్టే వెసులుబాటును ఈ మార్గదర్శకాలు కల్పిస్తున్నాయి. టోకెనైజేషన్, అథెంటికేషన్ సేవలు అన్ని రకాల అప్లికేషన్లకు అందుబాటులో ఉండేలా చూడాలని కూడా ఆర్బీఐ సూచించింది.

# కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై సీబీఐ సమాచార సేకరణ

వేగం పుంజుకునే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు కేంద్రంగా చాలా రాజకీయాలు జరిగాయి. ఇందులో పిల్లర్లు కుంగిపోవడంతో ఆ రాజకీయాలు పీక్స్‌కు చేరాయి. దీనిపై వస్తున్న ఆరోపణల్లో ఉన్న వాస్తులు తేల్చేందుకు తెలంగాణ ప్రభుత్వం పీసీ ఘోష్ కమిషన్ వేసింది. ఆయన సుదీర్ఘంగా విచారణ చేశారు. ఇందులో కీలకంగా ఉన్న వారందర్నీ విచారించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో మంత్రులుగా ఉన్న ఈటల రాజేందర్, హరీష్‌రావును కూడా విచారించారు.కమిషన్ అడిగిన ప్రశ్నలు, వాళ్లు ఇచ్చిన సమాచారంతో తుది నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ మంత్రివర్గంలో తీవ్రంగా చర్చించారు. అనంతరం దీనిలో ఉన్న మరిన్ని వాస్తవాలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు విచారణ బాధ్యతను సీబీఐకి అప్పగిస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీబీఐకి సమాచారం చేరవేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేసును టేకప్ చేసిన సీబీఐ దర్యాప్తుకు ఓకే చెప్పింది. ఇప్పుడు ప్రభుత్వం నుంచి, అధికారుల నుంచి, పీసీ ఘోష్ కమిషన్ నుంచి వివరాలు సేకరిస్తోంది. తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నుంచి అనేక వివాదాలు అలుముకున్నాయి. కోర్టుల చుట్టూ తిరిగాయి. అయితే ప్రభుత్వం మారిన తర్వాత అన్నింటినీ చెక్ పెట్టే ప్రయత్నాల్లో విచారణ దశకు వెళ్లింది. ఈ విచార దశకు వెళ్లే క్రమంలో కూడా కోర్టుల్లో పిటిషన్‌లు దాఖలు అయ్యాయి. ఈ కాళేశ్వరంపై ప్రభుత్వం వేసిన ఏక సభ్య కమిషన్ పీసీ ఘోష్ కమిషన్‌కు చట్టబద్ధత లేదని కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ వేశారు.దాన్ని కోర్టు కొట్టేసింది. తర్వాత కమిషన్ రిపోర్డు బహిర్గతం చేయొద్దని కూడా పిటిషన్ వేశారు. దీనిపై ప్రభుత్వానికి కోర్టు కొన్ని సూచనలు చేసింది.కోర్టు ఆదేశాల మేరకు ఇంత వరకు పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ఏముందో బయటకు రాలేదు. అయినా ఇంతలో కేసుకు వెళ్లింది. ఇది ఎవరూ ఊహించలేదు. కానీ ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయంతో కేసు మరో మలుపులు తిరిగింది. అయితే నివేదికలోని కొన్ని విషయాలపై ప్రభుత్వం లీకులు ఇచ్చింది. ఎక్కడా అధికారికంగా ఎలాంటి వివరాలు అందించకపోయినా నివేదికలో ఏముందో తెలిసింది. అసెంబ్లీలో క్షూడా చర్చకు పెట్టింది. వాటి ప్రకారం ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం నియమించిన పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో స్పష్టం చేసింది. దీని ఆధారంగానే ఈ కేసు విచారణ బాధ్యతను తీసుకున్న సీబీఐ రంగంలోకి దిగింది. తర్వాత ఎలాంటి పరిణామాలు జరుగుతాయో అన్న ఆసక్తి తెలుగు రాష్ట్రాల్లో ఉంది.

# తెలంగాణలో భారీ వర్షాలు

అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆయన కీలక సూచనలు జారీ చేశారు. కలెక్టర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. అవసరమైతే ఆయా చోట్ల లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, అలాగే ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాగా, ఈ రోజు, రేపు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్

తిరుమలకు చేరుకునే యాత్రికుల కోసం టీటీడీ ఈ నూతన వసతి సముదాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. సుమారు 4 వేల మంది భక్తులు ఎలాంటి రుసుము చెల్లించకుండా బస చేసేందుకు వీలుగా దీన్ని తీర్చిదిద్దారు. ఈ భవనంలో 16 విశాలమైన డార్మిటరీలు, 2400 లాకర్లు, 24 గంటల వేడినీటి సదుపాయం వంటి సౌకర్యాలు ఉన్నాయి. అంతేకాకుండా, ఒకేసారి 80 మంది తలనీలాలు సమర్పించేందుకు వీలుగా కల్యాణ కట్ట, 1400 మంది భోజనం చేసేందుకు రెండు భారీ డైనింగ్ హాళ్లను కూడా ఏర్పాటు చేశారు.

వసతి సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి భవనంలోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బుకింగ్ కౌంటర్‌కు వెళ్లి, అక్కడి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓ భక్తురాలికి తొలి వసతి బుకింగ్ టోకెన్‌ను సీఎం చంద్రబాబు స్వయంగా అందించారు. ప్రాంగణంలోని వ్యర్థాల సేకరణ యంత్రాన్ని, పోటులో ప్రసాదం నాణ్యత పెంచేందుకు ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత సార్టింగ్ యంత్రాలను కూడా వారు ప్రారంభించారు.

### టెక్నాలజీతో సులభతర దర్శనం

భక్తుల రద్దీని, క్యూలైన్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రస్తుతం గంటకు 4500 మంది భక్తులకు దర్శనం కల్పిస్తున్నామని అధికారులు వివరించగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి టెక్నాలజీల సాయంతో ఆ సంఖ్యను గంటకు 5500కు పెంచాలని సీఎం చంద్రబాబు సూచించారు. అలిపిరి వద్దే నిషేధిత వస్తువులను గుర్తించడం, రద్దీకి అనుగుణంగా హీట్ మ్యాపులు రూపొందించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తిరుమల గిరులను 90 శాతానికి పైగా పచ్చదనంతో నింపాలని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండే భక్తుల కోసం ఆధ్యాత్మిక వీడియోలు ప్రదర్శించాలని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా తిరుమల కొండపై భద్రత, పారిశుధ్యం, భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుడు ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారిపై కేసులు

బీసీ జనార్ధన్ రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి వంటి నేతలందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. రఘురామకృష్ణరాజును అరెస్టు చేసినప్పుడు తాము నిద్రపోలేదని, అమరావతి రైతుల పాదయాత్రలో కూడా అడుగడుగునా అడ్డంకులు కల్పించారని గుర్తు చేశారు. రైతులు స్నానం చేసే బాత్రూములపై డ్రోన్లు ఎగరేశారని, పారిశ్రామికవేత్తలే భరించలేక రాష్ట్రం విడిచిపోయారని వ్యాఖ్యానించారు. గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తరలించారని, రాజకీయాల నుంచే తప్పుకున్నారని చెప్పారు.

### కూటమి ప్రభుత్వంలో

"గత పాలకులు ప్రవర్తించిన విధంగా మనం ప్రవర్తించకూడదు. తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసుకుంటాం" అని సీఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. "జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సీఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు.

### ఫేక్ ప్రచారాలు, సైబర్ నేరాలపై చర్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రస్తుతం ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైమ్స్ ఎక్కువయ్యాయి. 'పేటీఎం బ్యాచ్' లు పెద్ద ఎత్తున ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. వీరిని ఎక్కడ ఉన్నా తీసుకువస్తాం. ఈ వ్యవహారంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం" అని అన్నారు. సైబర్ ఫ్రాడ్స్ వల్ల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని, ఈడీ, కస్టమ్స్ పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని చెప్పారు. ఈ సమస్యను అరికట్టడానికి ప్రత్యేకంగా కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు.వివేకా హత్య కేసు విషయాన్ని ప్రస్తావిస్తూ "ఆ ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్లో శంకరయ్య ఉన్నాడు. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా నన్ను ఏమార్చారు. శంకరయ్య ఒక సీఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. క్రిమినల్స్తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు" అని మండిపడ్డారు.

### మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు

"రాష్ట్రంలో డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాం. ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతున్నాం. పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర వస్తున్నా, కఠిన చర్యలు తీసుకుంటున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ "మహిళలపై నేరాలు గతంతో పోలిస్తే 4.84% తగ్గాయి. వరకట్న మరణాలు 43% తగ్గాయి. మహిళా హత్యలు 15% తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59% తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17% తగ్గాయి. వరకట్న వేధింపులు 25% తగ్గాయి. 343 మందికి శిక్షలు పడ్డాయి" అని వివరించారు.అలాగే "మహిళలపై నేరం జరిగితే 8-10 నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకునేలా వ్యవస్థ ఏర్పాటు చేశాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు చేశాం. సెక్సువల్ అఫెండర్లపై రౌడీషీట్లు తెరుస్తాం. వారి ఫోటోలను ఆన్‌లైన్‌లో పెట్టి ఎక్స్‌పోజ్ చేస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది" అని హెచ్చరించారు. గత పాలకుల హయాంలో కేసులు, వేధింపులు, నేరస్థులకు అండ, ప్రజాస్వామ్యంపై దాడులు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చట్టప్రకారం నడుస్తుందని, శాంతిభద్రతల పునరుద్ధరణ, సైబర్ క్రైమ్ నియంత్రణ, డ్రగ్స్ అరికట్టడం, మహిళల భద్రత వంటి అంశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

## ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు

అంశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. వారి సూచనల అనంతరం గవర్నర్ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అంతకుముందు, ఈ కేసుపై లోతైన దర్యాప్తు చేపట్టిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), కేటీఆర్‌తో పాటు ఇతర నిందితులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఏసీబీ నివేదికను పరిశీలించిన విజిలెన్స్ కమిషనర్ కూడా ఇందుకు పచ్చజెండా ఊపారు. ఈ సిఫార్సుల ఆధారంగానే ప్రభుత్వం ఇప్పుడు గవర్నర్ అనుమతి కోసం ఫైల్‌ను ముందుకు పంపింది.

### ఏసీబీ నివేదికలో కీలక ఆరోపణలు

ఫార్ములా ఈ-రేసు ఒప్పందం నుంచి నిధుల చెల్లింపుల వరకు అనేక నిబంధనలను ఉల్లంఘించారని ఏసీబీ తన నివేదికలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా రెండు విడతల్లో విదేశీ కరెన్సీ రూపంలో డబ్బు చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ. 54.88 కోట్ల నష్టం వాటిల్లిందని పేర్కొంది. అప్పటి పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాల మేరకే ఈ ప్రక్రియ మొత్తం జరిగిందని చెప్పడానికి తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని ఏసీబీ తెలిపినట్లు సమాచారం. ఈ కేసులో కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఫార్ములా ఈ-ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థ, ఏస్ నెక్స్ట్‌జెన్ సంస్థ ఎండీలను ఏసీబీ నిందితులుగా చేర్చింది. ఐఏఎస్ అధికారి అయిన అరవింద్ కుమార్‌పై అవినీతి నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. దీంతో, ఆయనపై ప్రాసిక్యూషన్‌కు అనుమతినివ్వాలని కోరుతూ కేంద్ర సిబ్బంది, వ్యవహారాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో లేఖ రాయనున్నట్లు తెలిసింది. హెచ్ఎండీఏ నిధులను క్యాబినెట్ అనుమతి లేకుండా చెల్లించారంటూ పురపాలకశాఖ కార్యదర్శి దానకిశోర్ ఇచ్చిన ఫిర్యాదుతో గతేడాది ఏసీబీ ఈ కేసు నమోదు చేసిన విషయం విదితమే.

## మెగా డీఎస్సీ విజేతలకు నియామకపత్రాలు అందజేత

లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నాం, 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీని పెట్టాం. 1,96,619 ఉద్యోగాలిచ్చాం. ఇక పైనా ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుంది" అని సీఎం చెప్పారు.

**చదువు చెప్పడంలో మహిళలే బెస్ట్** "సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దాంట్లో భాగంగా మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాను. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేశారు. ఉద్యోగం సంపాదించాలన్న మీ కోరిక తీరింది పేదరికం లేని సమాజం చూడాలనేది నా కోరిక. పేదరికం లేని సమాజాన్ని చూడాలంటే విద్యతోనే సాధ్యం దాన్ని టీచర్లే నెరవేర్చాలి. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగలరు. ఇంటిని కూడా మహిళలే చక్కగా తీర్చిదిద్దుతారు. అందుకే సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో మహిళలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాం.

**విద్యా రంగాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు..** తొలిసారిగా సీఎం అయినప్పటి నుంచి విద్య పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాను. ఐటీ చదవమని ఆ రోజుల్లో చాలా మందికి చెప్పాను, కొందరు నా మాటపై నమ్మకంతో పట్టణాలకు వచ్చి చదువుకున్నారు. ఆ రోజు చక్కగా చదువుకున్నవారు, ఇప్పుడు విదేశాలకు వెళ్లారు బాగా స్థిరపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రులందరూ కలిసి ఎంత మంది టీచర్లను నియమించారో నేను ఒక్కడినే అంత మంది టీచర్లను నియమించాను. ఇదీ నేను విద్యా రంగానికి ఇచ్చే ప్రాధాన్యత. విద్యా రంగాన్ని నేను ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు నిర్లక్ష్యం చూపలేదు. టీచర్లుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా బాగా పనిచేయాలి మంచి పేరు తీసుకురావాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా టీచర్లంతా పని చేయాలి.

**విలువలతో కూడిన విద్యనందించాలి** విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలి. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలి. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలి. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలి. నేను నిత్య విద్యార్థిని కొత్త విషయాలు నేర్చుకుంటాను ప్రజలకు ఉపయోగపడే అంశాలు ఉంటే వాటిని అమలు చేస్తాను. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు, ఇది మరింతగా పెరగాలి. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను అయినా లోకేశ్ ఛాలెంజ్ గా తీసుకున్నారు.

**మంచి చేయరు... చేస్తే ఓర్వలేరు** ఏపీలో ఓ చేతకాని ప్రతిపక్షం ఉంది. ఆ చేతకాని పక్షం మంచి చేయదు మంచి జరుగుతుంటే ఓర్వలేదు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు. కానీ ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించారు. పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది. కానీ టీడీపీ ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చాం. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం.

10 లక్షల మంది పిల్లలు గత పాలకుల హయాంలో ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారు. ఇంగ్లిష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారు. తెలుగు మీడియంను రద్దు చేశారు. ఇంగ్లిష్ మీడియం అంటూ కొందరిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు.

**టీచర్లతో ముఖాముఖి** గతంలో జరిగిన కార్యక్రమాలన్నింటికంటే భిన్నంగా జరిగిన ఈ సభలో కొత్తగా నియమితులైన టీచర్లతో సీఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను రాజకీయాల్లో ప్రోత్సహించిన ఎకనామిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పిల్లలను ప్రోత్సహిస్తే ఎంతటి కష్టమైన పనిని అయినా సులభంగా సాధిస్తారని సీఎం చెప్పారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను గమనించాలని సమాజానికి మంచి పేరు తెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ పాల్గొన్నారు

# డేంజర్ జోన్ లో తాటిపల్లి కెనాల్ బ్రిడ్జి రోడ్డు

**ప్రభుత్వం తక్షణ మరమ్మత్తులు చెయ్యాలి - నీరటి గంగ రెడ్డి ,అధ్యక్షులు, గ్రామ రైతు ఐక్య సంఘం, తాటిపల్లి**



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) జగిత్యాల మండల కేంద్రంలోని తాటిపల్లి గ్రామంలో నిజామాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో 53 సం. నాటి పురాతనమైన ఎస్ఆర్ఎస్పి కెనాల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది అని నీరటి గంగ రెడ్డి ,అధ్యక్షులు, గ్రామ రైతు ఐక్య సంఘం, తాటిపల్లి తెలిపారు. తాటిపల్లి గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు, రైతులు, స్కూల్ వ్యాన్,నిజామాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులు , జగిత్యాల వెళ్ళే ప్రయాణికులు ఈ బ్రిడ్జి మీద నుండే వెళ్తూ ఉంటారు. పురాతన బ్రిడ్జి కావడం, వర్షపు నీరు నిలవడంతో బ్రిడ్జి గుంతలుగా ఏర్పడి రక్షణ గోడలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. తాటిపల్లి బ్రిడ్జి శిథిలావస్థలో ఉండడం, బ్రిడ్జిపై నుంచి ప్రయాణిస్తున్న విద్యార్థులు కాలువలోకి తొంగి చూస్తున్నారని, రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అంతే కాకుండా ఇప్పటి వరకు ఎన్నో ఆక్సిడెంట్స్ అయ్యాయని, వెహికిల్స్ కెనాల్ లో కూడా పడ్డాయని చెబుతున్నారు. గతంలో 40 సం. క్రితం ఇంత ప్రయాణికుల, వాహనాల రద్దీ లేకుండే. కానీ ఇప్పుడు అందుకు విరుద్ధంగా మారింది. సంబధిత అధికారులు ఇకనైనా స్పందించి బ్రిడ్జి మరమ్మతులు చేసి ప్రమాదం జరగకుండా నివారించాలని గ్రామస్తులు, ప్రజలు ,ప్రయాణికులు, వాహనదారులు తెలుపుతున్నారు.

# "స్వచ్ఛాతా హీ సేవ"ఏక్ దిన్ ఏక్ గంటే ఏక్ సాత్ శ్రమదాన్

- ఇక రోడ్డు పై చెత్త వేస్తే జైలు పాలే జిహెచ్ఎంసి లో నయా రూల్
- పరిసరాలు శుభ్రంగా లేకపోతే రోగాలకి కేంద్ర బిందువు అవుతాయి కాలనీలు
- బోర్డు పరిధిలో రోడ్లు,ఇళ్ల ముందు చెత్త చెదారం కన్పిస్తే
- ఇక పై ఫైన్ తప్పదంటున్నారు,హెల్త్ సూపరింటెండెంట్ అధికారులు
- కంటోన్మెంట్ కాలనీలు అద్దంలా మెరుస్తున్నాయి, బస్తీలు కూడా అదే బాటలో నడవాలి హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో వందల కొద్దీ కాలనీలు వెలిసిన విషయం విదితమే!కానీ ప్రజల సహకారంతో స్వఛ్ఛాతా హీ సేవ కార్యక్రమం అదుర్స్ అంటున్న అధికారులు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన "ఏక్ దిన్ ఏక్ గంటే ఏక్ సాత్ శ్రమదాన్ కార్యక్రమంలో హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ తో పాటు భాజపా నేత బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా,బిజెపి సీనియర్ నాయకులు పాల్గొని ఒకటవ వార్డ్లో ఉన్న రామన్న కుంట చెరువు పరిసరాలు శుభ్రం చేశారు.సిఇవో మధుకర్ నాయక్ తో పాటు మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఈ సేవలో పాల్గొన్నారు.అక్కడ పేరుకు పోయిన చెత్త చెదారం అధికారులు తొలగించారు.అనంతరం పచ్చని చెట్లు నాటి భావితరాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండాలని పలు రకాల చెట్లు నాటారు.ఈకార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,సివిల్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, కంటోన్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ కాంత్,అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు హక్కును కాపాడే దిశగా ఉద్యమిస్తాం

- రాహుల్ గాంధీ ఆలోచనతో వేములవాడ నియోజకవర్గంలో "ఓటు చోరీ" ఉద్యమం
- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు : న్యాత నవీన్



వేములవాడ / కథలాపూర్ (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం, కథలాపూర్ మండలంలోని కలికోట గ్రామంలో గురువారం వేములవాడలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు న్యాత నవీన్ ఆధ్వర్యంలో "ఓటు చోరీ" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగాగ్రామంలోని ప్రతి బూత్ వద్ద ఓటర్ల జాబితాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు తయారు చేశారు.అనంతరం న్యాత నవీన్ మాట్లాడుతూలోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు,కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలతో ప్రేరణ పొందిన ఈ కార్యక్రమం, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా సాగుతోందన్నారు.భాజపా మోసాలను ఎండగడుతూ నిజమైన ఓటరు హక్కును కాపాడుకునేందుకు " ఓటు చోరీ"కార్యక్రమంతో1 ఉద్యమిస్తున్నామని అన్నారు. గ్రామంలోని 87 బూత్‌లలో గడప గడపకూ వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించడం జరిగిందని,ముఖ్యంగా మరణించిన ఓటర్ల పేర్లు,రెండుసార్లు నమోదైన ఓటర్లు,ఇళ్ల నంబర్ లేని ఓటర్లు,తప్పు ఓటర్ నంబర్లు అనే అంశాలను గుర్తించి వివరాలు రికార్డు చేయబడ్డాయని నవీన్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబటి రాధాకృష్ణ, ముద్రకోలా భూమేష్, పానవేణి సాయితేజ,కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముద్రకోలా అనిల్, సీనియర్ నాయకులు మీటపెల్లి హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీతాయిపేట్ లో వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు

**- పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్**





ధర్పల్లి( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామన్నీ దత్తత తీసుకున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు గురువారం ఘనంగా జరిగింది. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. శాస్త్రోక్తంగా పూజలు జరిపించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులైన మానస, స్వరూప, నిశాంత్, సాయిరాం, గంగాధర్ లను వారి కుటుంబ సభ్యులతో కలిసి గృహ ప్రవేశాలు చేయించారు. రూరల్ నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరమ్మ గృహ ప్రవేశాలు కావడంతో ఎమ్మెల్యే భూపతి రెడ్డి లబ్దిదారులకు తన తరపున స్వయంగా నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ లు లబ్ధిదారులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో సొంతింటి కల సాకారం చేసుకోగలిగామని లబ్దిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. లబ్దిదారులకు పూర్తి స్థాయిలో బిల్లులు అందాయా ఇంటి నిర్మాణం విషయంలో అధికారులు తోడ్పాటును అందించారా? అని కలెక్టర్ లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్, తాగునీరు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్దిదారులు కూడా త్వరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి ఇళ్లను కట్టుకోవాలని, అనవసర ఆర్భాటాలకు పోయి అప్పుల పాలు కాకూడదని కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, చెలిమెల నరసయ్య, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, పుప్పాల సుభాష్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డబుల్ ఇండ్ల పై రెవెన్యూ అధికారులతో భేటీ: ఎమ్మెల్యే

- లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీవో కి ఎమ్మెల్యే శ్రీ గణేష్ సూచనలు
- రసూల్ పుర నారాయణ జోపిడి, సిల్వర్ కాంపౌండ్ డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంపై అధికారులతో సమీక్షించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్
- తల్లీ నీకు హస్తం కన్పిస్తుందా, కొత్త కళ్లజోడు కావాల్సిందేనా, కంటి చూపు శిబిరంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పరీక్షలు





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న రెండు పడకల గదుల నిర్మాణం ఏ దశలో ఉంది,నిర్మాణం పూర్తి అయినట్లేనా,లబ్ధిదారులకు పొజిషన్ పత్రాలు అందజేయొచ్చా,అలాగే రసూల్ పుర,నారాయణ జోపిడి,సిల్వర్ కాంపౌండ్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాల పంపిణీ ఈనెల 27 వ తేదీన చేపట్టనున్న దృష్ట్యా గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పట్టాల పంపిణీ కార్యక్రమంపై పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి హైదరాబాద్ జిల్లా ఇంఛార్జ్ పొన్నం ప్రభాకర్ , హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి,ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు హాజరవుతున్నందున పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని సజావుగా నిర్వహించాలని రెవెన్యూ అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు.లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా, ఇబ్బందులు, గందరగోళానికి తావు లేకుండా పారదర్శకంగా పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్షలో ఆర్డీవో సాయిరాం, సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్, తిరుమలగిరి ఎమ్మార్వో బిక్షపతిపాల్గొన్నారు.

**ఆరోగ్యం పై అశ్రద్ధ వద్దు: ఎమ్మెల్యే శ్రీ గణేష్....**

ప్రభుత్వ ఆరోగ్య (హెల్త్) క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్పీఏ)కార్యక్రమంలో భాగంగా 8 వ జాతీయ పోషణ మాసం సందర్భంగా మహిళలు గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రసూతి ప్రయోజనాలను అందించడం కోసం పికెట్ లోని కంటోన్మెంట్ హాస్పటల్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నిన్న గురువారం పరిశీలించారు.ఉచిత కంటి శిబిరానికి వచ్చిన వృద్ధ మహిళ అమ్మా బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించి కంటి పరీక్ష కేంద్రం వద్ద వైద్యులు పరీక్షలు నిర్వహించే వరకు అక్కడే ఉండడమే కాకుండా తల్లీ నీకు హస్తం కన్పిస్తుందా, లేకపోతే ఈ అక్షరాలు ఏమైనా కానోస్తున్నాయా అడుగుతుంటే ఆ మహిళ పెదాల మీద నవ్వులు జోరందుకున్నాయి.ఎమ్మెల్యేకూడా ఎంజాయ్ చేస్తూ అందరిని ఆకట్టుకున్నాయి.అనంతరం వైద్యులతో మాట్లాడి ప్రసూతి మహిళలకు ఎటువంటి ప్రయోజనాలు అందిస్తున్నారో అడిగి తెలుసుకుని,ప్రభుత్వం ద్వారా అందించే ఇలాంటి సేవలను తప్పకుండా అందరు పొందాలని మహిళా సోదరీమణులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# సిఇవో,సివిల్ మెంబర్ తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భేటీ

- కంటోన్మెంట్, మల్కాజిగిరి సమన్వయంతో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా పరిష్కారం దిశగా అధికారులు చర్చ
- మల్కాజిగిరిలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మహానగరంలో చిన్నపాటి వర్షానికి కాలనీలు,బస్తీలు ముంపుకు గురౌతున్నాయి.దీనికితోడు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కాలం చెల్లడంతో మురుగు ఏరులై పారుతుంది.

చిన్న వర్షాలకు నాలా చిన్నది కావడంతో ఇళ్లల్లోకి మురుగు నీరు చేరి ప్రజలను నానారకాలుగా నరకయాతన అనుభవిస్తున్నారు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఏడో వార్డు దుర్గ విహార్ ఆర్టీసీ కాలనీలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజల జీవన అతలాకుతలం అవుతోంది. కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేకి ప్రతి రోజూ కంటోన్మెంట్ పై ఫిర్యాదు వెల్లువెత్తుతున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిన్న గురువారం ఉదయం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ తో భేటీ అయ్యారు.మల్కాజిగిరి నియోజకవర్గంలో నెలకొన్న లోతట్టు ముంపు ప్రాంతాల దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యలపై పరిష్కారానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.వేంకటాపురం డివిజన్లోని కమలాలయ కాలనీ,ఆర్టీసీ కాలనీ బోరహ కమ్యూనిటీ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలపై పర్యటన నిర్వహించిన ఎమ్మెల్యే మర్రి,సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధుకర్ నాయక్ ని,నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ని మర్యాదపూర్వకంగా కలిసి, సమస్యలపై సమగ్ర చర్చించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఉన్నతాధికారులు, కాంటోన్మెంట్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఇందులో మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన ప్రధాన లోతట్టు ప్రాంతాల్లోని మౌలిక వసతుల సమస్యలను చర్చించి,శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.అలాగే ఆర్టీసీ కాలనీ బోరహ కమ్యూనిటీ ప్రాంతంలోని ఎమ్మెస్ గ్రామర్ స్కూల్ సమీపంలో ఉన్న డ్రైనేజీ సమస్యను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందనగా సిఇవో మధుకర్ నాయక్,నామినేటెడ్ మెంబర్ నర్మదా మల్లికార్జున్ సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా బోరహ్హా కమ్యూనిటీ చెందిన స్కూల్ పరిస్థితి చాలా దయనీయంగా తయారైందని,ఆ పరిసరాల్లో కూడా నీటి ప్రవాహం బట్టి రూపకల్పన చేస్తే బావి తరాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ సీఈవో ఆశిక్ హుస్సేన్, కాంటోన్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఉమా శంకర్,అసిస్టెంట్ ఇంజనీర్ రాజేశ్వర్ రావు, అడిషనల్ కాంటోన్మెంట్ ప్లానర్ దినేష్, మల్కాజిగిరి జలమండలి జనరల్ మేనేజర్ సునీల్,డీజీఎం సాంబయ్య, మేనేజర్ రమేష్,బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, అరుణ్ కాలనీ వాసులు పేటఅశోక్,వినోద్,రాజ్ కుమార్,సూర్జీత్ సింగ్,హకీమ్, యూసుఫ్,ఫిరోజ్ కొరాకివాలా తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా జరిపిన మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ.



మంథని( ప్రశ్న న్యూస్) సేవా పక్వాడ 2025 లో భాగంగా కేంద్ర రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పట్టణ కన్వీనర్ నాంపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఈరోజు భారతీయ జన సంఘ్ పార్టీ మాజీ అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్ర సిద్ధాంతకర్త ఏకాత్మత మానవతావాదం శంకరాచార్య జీవిత చరిత్ర ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెగ్డే వార్ జీవిత చరిత్ర అనువాద రచయిత పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయగారి జయంతిని మంథని పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్ కోకన్వీనర్ బోయిని నారాయణ సీనియర్ నాయకులు నార మల్ల కృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శిలు సామల అశోక్ , ఎడ్ల సాగర్ చంద్రయ్య పాల్గొనడం జరిగింది.

## ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్.

- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్
- కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు ముక్తీఆశ్రమ్‌లోనే
- గౌరవెల్లి రాజు పార్థివ దేహానికి మాజీ
- ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నివాళి



మంథని( ప్రశ్న న్యూస్) అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మల్హార్ మండలం మల్లారం గ్రామానికి చెందిన గౌరవెల్లి రాజు ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో గౌరవెల్లి రాజు మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. గురువారం రాజు పార్థివ దేహాన్ని కి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ ఆలోచనలు యువతకు దిశానిర్దేశం

- భాజపా కి పునాదులు వేసిన పండిట్
- భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- పండిట్ సేవలు చిరస్మరణీయం - పిన్నింటి హన్మాండ్లు
- వేములవాడ లో ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో గురువారం దీన్ దయాల్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శాఖ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, "రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్" అధ్యక్షుడిగా,భారతీయ జనతా సంఘ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం ఆపద సమయంలో పార్టీకి అధ్యక్షునిగా సేవలందించి భారతీయ జనతా పార్టీకి పునాదులు వేశారు. వారి అడుగుజాడల్లో నేటి యువత నడవాలి" అని అన్నారు. అనంతరం కార్యక్రమం కన్వీనర్ పిన్నింటి హన్మాండ్లు మాట్లాడుతూ, ఉపాధ్యాయునిగా,పండిట్‌గా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని గుర్తుచేశారు. రేగుల రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ్ జననం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో డాక్టర్ వెంకన్న, జవ్వాజి శేఖర్,అన్నం నరసయ్య,గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి,సగ్గు రాహుల్, కిరణ్,బిల్ల కృష్ణ,మంత్రి రమేష్ తదితర భాజపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి కి విశేష కృషి చేసిన మహనీయులు ఉపాధ్యాయ్

- అంత్యోదయ సిద్ధాంతం ఎప్పటికీ సమకాలీనమే
- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాం
- బోయినిపల్లి లో ఘనంగా "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి" వేడుకలు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో మండల బీజేపీ శ్రేణులు గురువారం "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి" వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పండిట్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు.ఐఈ సందర్భంగా మండలాధ్యక్షులు పరశురామ్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగున ఉన్న వారికి తొలి ప్రయోజనం చేకూరాలని అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహనీయుడు ఉపాధ్యాయ్ జీవితం దేశభక్తులకు ఆదర్శమని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, స్వదేశీ భావన,నైతికత, స్వావలంబన పట్ల ఆయన కృషి విశిష్టమని కొనియాడారు. ఉపాధ్యాయ్ ఆలోచనలు మన సమాజానికి మార్గదర్శకమని, వాటిని అనుసరించడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి,పూర్వ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి,నాయకులు బొంగాని అశోక్ గౌడ్, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, రాజూరి కిరణ్,మెరుపుల గంగాధర్,కళ్యాణం అనిల్, సావనపల్లి అనిల్, చిలుముల రమేష్, రాచర్ల రాజేశం, నవీన్ తదితర భాజపా నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నాలకు ప్రజల తీర్పే సమాధానం

- బీసీ రిజర్వేషన్లపై కుట్రలు అడ్డుకోవాలి
- బీసీ సాధికారత సంఘం ఉమ్మడి జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్



వేములవాడ (ప్రశ్న న్యూస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా-ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ తెలంగాణ బీరాష్ట్రంలో, కేంద్రంలో పలువురు నేతలు బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కుట్రలు,కుతంత్రాలు పన్నుతున్నారని ఆరోపించారు. కోర్టుల ద్వారా ఎన్నికలను నిలిపివేయాలని ప్రయత్నిస్తున్న వారికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో 56.6 శాతం ఉన్న బీసీలకు కేవలం 42 శాతం రిజర్వేషన్లు అమలుకై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీఓ జారీ చేసేందుకు సిద్ధమవుతుంటే, కొందరు కోర్టును ఆశ్రయించడం విచారకరమని అన్నారు. "9 శాతం కూడా లేని అగ్రకుల పేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కేంద్రం పదిరోజుల్లోనే ఆమోదించి, అప్పుడే సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితిని దాటినా ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. కానీ బీసీలకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తే మాత్రం కోర్టు తలుపులు తడుతున్నారు" అని ప్రశ్నించారు.బీసీ బిల్లులు పలుమార్లు ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదమై, కేంద్రానికి పంపినా ఇప్పటికీ తొమ్మిదో షెడ్యూల్లో చేర్చక గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంచడం వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు జరగక, గ్రామీణాభివృద్ధి కుంటుపడి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు."తమిళనాడు తరహాలో కేంద్రం ఆమోదం తీసుకొని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి, చట్టబద్ధంగా ఎన్నికలు జరిపితేనే సమస్య పరిష్కారం అవుతుంది. లేకపోతే ప్రత్యేక జీఓతో నిర్వహించే ఎన్నికలను కోర్టులు ఆపకుండా, ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలి" అని నరేందర్ విజ్ఞప్తి చేశారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుంది

- దేవి దివ్యాశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి
- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్



వేములవాడ (ప్రశ్న న్యూస్) ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడలో "శ్రీ వాసవి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం" ఆధ్వర్యంలో నిర్వహించిన రాజశ్యామల దేవి కుంకుమ పూజ, పల్లకి సేవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, "ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుంది. దేవతల ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఆయురారోగ్యాలతో ఉండాలి. నవరాత్రుల సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి" అని తెలిపారు.అలాగే రాజన్న ఆలయంలో అమ్మవారు ప్రతి రోజు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. చివరగా ప్రజలకు "బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు" తెలిపారు.

## ధర్పల్లి లో ప్రభుత్వ ఆసుపత్రి, మండల తహసిల్దార్ కార్యాలయాలు తనిఖీ

- జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మరింతగా మెరుగుపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.ధర్పల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.మహిళల ఆరోగ్య పరిరక్షణ కోస%శీ% స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీ.హెచ్.సీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు,ఇతర స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారా అని పరిశీలించారు.ఈ శిబిరంలో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతోందని,దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. శిబిరాల గురించి ముందుగానే అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు.మొబిలైజేషన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి,ప్రత్యేక వైద్యులు పాల్గొనే ఈ శిబిరాలకు తరలించాలని అన్నారు.లబ్ధిదారులకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవల గురించి వివరించి వారి అవసరానికి అనుగుణంగా మొబిలైజ్ చేయాలన్నారు. మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అవసరం ఉన్న వారిని ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి,మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తీరును పరిశీలించారు.2002 ఓటరు జాబితాతో కొత్త ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించి,ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని తహసీల్దార్ టి.శాంతకు సూచించారు. తప్పిదాలకు తావు లేకుండా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్,ఎలక్టోరల్ టేబుల్ మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు.నిర్దిష్ట గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడలో సబ్ కోర్టు ఏపీపీ రజనీకాంత్ కు ఘన సన్మానం



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ సబ్ కోర్టులో ఏపీపీ(అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్) గా నూతన బాధ్యతలు చేపట్టిన న్యాయవాది అవధూత రజనీకాంత్ ను గురువారం జూనియర్ సివిల్ కోర్టు మాజీ ఏజీపీ గుడిసె సదానందం,సబ్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్ తో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గుడిసె సదానందం మాట్లాడుతూ యువ న్యాయవాదిని జవాబుదారీ బాధ్యతలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## వీరనారి చాకలి ఐలమ్మ సాహసానికి మారుపేరు

- మహిళా కళాశాలకు ఐలమ్మ పేరుకు యూజీసీ గుర్తింపు హర్షణీయం
- సీఎం రేవంత్ రెడ్డి, విప్ ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు
- నేడు ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం
- చిట్యాల ఐలమ్మ ఉత్సవ కమిటీ తెలంగాణ రాష్ట్ర పూర్వ కన్వీనర్
- మైలారం రాము పిలుపు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో నేడు శుక్రవారం తొలి భూఫోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) జయంతి వేడుకలు పట్టణంలోని సబ్బండ వర్గాల సమక్షంలో ఘనంగా నిర్వహించేందుకు రజక సామాజిక వర్గం బాంధవులు,స్థానికులు, యువత,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై చాకలి ఐలమ్మ వారసత్వాన్ని స్మరించుకోవాలని చాకలి ఐలమ్మ ఉత్సవ కమిటీ తెలంగాణ రాష్ట్ర పూర్వ కన్వీనర్ మైలారం రాము ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధురాలు,తొలి భూ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ శక్తిని, ధైర్యాన్ని, నవ్వార్తిని స్మరించుకోవడం అత్యంత అవసరం అని పేర్కొన్నారు.హైదరాబాద్ కోఠి లోని మహిళా కళాశాలకు " వీరనారి చాకలి ఐలమ్మ" పేరును కాంగ్రెస్ పార్టీ 2022 లో ప్రకటించగా 2025 లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) గుర్తింపు లభించడం హర్షణీయమని, కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలు యువతలో దేశభక్తి, సామాజిక సేవా మనోభావాలను పెంపొందించేవిగా ఉంటాయని మైలారం రాము తెలిపారు.

# వైన్ షాప్‌లకు టెండర్ అప్లికేషన్లు

## ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ

- ఒక్కొక్క అప్లికేషన్ ఫీజు రూ. 300000
- ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు
- కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో వైన్ షాపులకు డ్రా



**జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లాలో 2025 –2027 సంవత్సరం వరకు కొనసాగానున్న వైన్ (ఏ 4) షాప్ లకు టెండర్ అప్లికేషన్లు సెప్టెంబర్ 26నుంచి అక్టోబర్ 18 వరకు కొనసాగనున్నాయి అని జిల్లా ప్రొబేషన్ ఎక్సైజ్ అధికారి ఏ. సత్యనారాయణ తెలిపారు.ఈ వైన్ షాపుకు డ్రాను కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డ్రా ప్రక్రియ ను చేపట్టారు.ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు.అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల (అక్టోబర్) 18వ తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు.డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. దీనికి సంబంధించి జగిత్యాల జిల్లాలో గల 71 షాపులకు గాను 14 గౌడ కులస్తులకు ,8 ఎస్సీలకు కేటాయించారు. ఇట్టి 22 షాపులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరిండెంట్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి, జిల్లాఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో గౌడ, ఎస్సీ రిజర్వేషన్ల కోసం డ్రా తీశారు.వైన్ షాప్ అప్లికేషను సెప్టెంబర్ 26 నుంచి తీసుకోనున్నారు.ఒక్కొక్క అప్లికేషన్ ఫీజు రూ .300000 కాగా, వైన్ షాపు పిరియడ్ రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్ణయించింది అని జిల్లా ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఏ . సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సిఐ సిహెచ్. రాజమౌళి, జగిత్యాల సిఐ సర్వేశ్వరరావు, ఎస్ఐలు మేఘమాల,రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు రవాణా సౌకర్యాలు కల్పించాలి: సిపిఎం ధర్నా



చర్లపల్లి (ప్రశ్నన్యూస్) చర్లపల్లి రైల్వే స్టేషన్ టెర్మినల్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ 480 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రధాని జనవరిలో ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే రైల్వే స్టేషన్‌కు తగిన రహదారి కనెక్టివిటీ, ప్రజా రవాణా సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైలు టికెట్ కంటే స్టేషన్ చేరుకునేందుకు ఖర్చు ఎక్కువ అవుతోందని ఎద్దేవా చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌కి పలక్‌నామా, లింగంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్, మేడ్చల్ ప్రాంతాల నుంచి ఎంఎంటీఎస్ రైళ్లు నడిపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఘట్కేసర్, లింగంపల్లి నుంచి రోజుకు ఒక్కో ట్రిప్ మాత్రమే నడవడం, ప్రజా రవాణా డొల్లతనానికి నిదర్శనమని అన్నారు. ఎంఎంటీఎస్ రాకపోకలకు ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారుప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని, స్టేషన్ సమయాలకు సరిపడా బస్సులను నడపాలని, మెట్రో రైలు విస్తరణ పనులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరగా ప్రారంభించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రహదారి విస్తరణ చేసి స్టేషన్ కనెక్టివిటీ మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కోమటి రవి, ఎం.వినోద మాట్లాడుతూ భారతీయ రైల్వేను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా పనిచేస్తోందని ఆరోపించారు. ప్రైవేటీకరణ పేరుతో ఇప్పటి వరకు ఒక్క కొత్త లైన్ కూడా నిర్మించలేదని, పాత లైన్లపైనే ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.శంకర్, ఎన్.సబిత, సీనియర్ నాయకులు జి.యాదగిరి రావు, శ్రీమన్నారాయణ, సోమయ్యచారి, శరత్, పి.గణేష్, ఎమ్మెస్ రావు, సఫియా సుల్తానా, దుర్గయ్య, జీవీరావు, సిహెచ్ లీలావతి, బి.నరసింగరావు, డి ప్రభాకర్, సిహెచ్ అశోక్, మణికంఠ, టి.నరసింహ, ఆదామ్, రవీందర్ రెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే ర్యాలీని ప్రారంభించిన జగిత్యాల డీఎస్పీ రఘుచందర్



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జగిత్యాల డా. వి ఆర్ కె ఫార్మసీ కళాశాలలో ఘనంగా వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే ఉత్సవాలు జరిగాయని తెలిపారు. డాక్టర్ వి ఆర్ కే కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర అనే అంశం పై అవగాహన ర్యాలీ నిర్వహించచారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా జగిత్యాల డి ఎస్ పి రఘుచందర్ హాజరై జెండా ఊపి ర్యాలీనీ ప్రారంభించారు.జగిత్యాల పాత బస్ స్టాండ్ నుండి కొత్త బస్ స్టాండ్ వరకు జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. హెచ్.పరమేశ్వర్ ప్రిన్సిపల్, మీర్ కాజిమ్ అలీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డా. దండు రామకృష్ణ డైరెక్టర్, డా.షా ఆలం రసూల్ ఖాన్, డి.ఆర్.వి.ఆర్.కె.ఇ.ఎస్ సొసైటీ చైర్మన్,టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# హమాలీల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి: నర్సింహా

- తెలంగాణ రాష్ట్రంలో 162 వ్యవసాయ మార్కెట్యార్డుల
- హమాలీల రాష్ట్ర 2వ మహాసభను జయప్రదం చేయండి
- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ పిలుపు
- బోయిన్ పల్లి మార్కెట్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో నిన్న గురువారం ఈనెల 27వ తేదీన నిజామాబాద్ పట్టణంలో జరుగు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికుల రెండవ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ పిలుపు నిచ్చారు.బోయిన్ పల్లి మార్కెట్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మార్కెట్లో హమాలీలకు మహాసభల విజయవంతం కోరుతూ కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 162 వ్యవసాయ మార్కెట్లు కొనసాగుతున్నాయని ఈ మార్కెట్లలో అమాలీలు చాట దడువాయి,స్వీపర్లు, సెక్యూరిటీ గార్డులు నిత్యం అనేక విధాలుగా శ్రమ దోపిడీకి గురవుతూ మార్కెట్ కమిటీల అభివృద్ధికి మార్కెట్ కు వచ్చే రైతుల కూరగాయల పంపిణీకి రాత్రి పగళ్లు నిర్విరామంగా శ్రమించడం వలన మార్కెట్కు ఆదాయం సమకూరుతున్నదని కానీ అనేక సంవత్సరాలుగా పనిచేయుచున్న హమాలీలు ఎలాంటి గుర్తింపు లేకుండా మిగిలిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. పలు డిపార్ట్మెంట్లలో హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినటువంటి సందర్భంలో వ్యవసాయ మార్కెట్లలో పనిచేయుచున్న హమాలీలను సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 10 లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ను కల్పించాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని అసంఘటిత హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని దాని కోసం భవిష్యత్ పోరాటాలను రూపొందించుకునేందుకు ఈ మహాసభలో తీర్మానాలు చేయనున్నట్లు ఎం.నర్సింహ తెలియజేశారు.అలాగే కొన్ని ప్రాథమిక డిమాండ్లను పరిష్కరించాలని హమాలీలకు ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫారం ఇవ్వాలని మార్కెట్లో హెల్త్ చెకప్ క్యాంపుల్ని ఏర్పాటు చేయాలని హమాలీలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ హమాలి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ ఎల్లయ్య,ప్రధాన కార్యదర్శి ఏ గట్టయ్య, నాయకులు రాజు,లింగం, రాజయ్య,కొమురయ్య, మహేందర్,శ్రీశైలం,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**తార్నాక(ప్రశ్న న్యూస్)** ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో సాంస్కృతి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు అధ్యాపకులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటపాటల్లో మునిగితేలారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ మంగు నాయక్ లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ను కళాశాలలో జరపడం వల్ల విద్యార్థులక సాంప్రదాయాలను తెలిసేటట్టు చేయడం జరిగిందన్నారు. పూలను దైవంగా పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారుం



## దీనదయాల్ జయంతి వేడుకల్లో

# ఏనుగుల తిరుపతి



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బిజెపి నేతలు.అనంతరం భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25 న ఉత్తరప్రదేశ్ లోని మధుర "నగ్ల చంద్రభాన్"గ్రామంలో ఆయన జన్మించారు.1937లో కొంతమంది స్వయం సేవకులల్లో ఒకరిగా ఆయన చేరి ప్రాదేశిక సహ ప్రచార స్థాయికి ఎదిగారు.1952 లో భారతీయ జన సంగ్లేలో చేరి ఉపాధ్యక్షుడుగా నియమితులైయ్యారు.దశలవారిగా ఆయన దేశం కోసం అంచెలంచెలుగా సేవలు అందించారని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ భాజపా నేత ఏనుగుల తిరుపతి తెలిపారు.నిన్న గురువారం ఉదయం భాజపా పార్టీ కార్యాలయంలో స్వర్గీయ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు.అలాగే స్వర్గీయ దీనదయాళ్ ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తదనంతరం సనాతన ధర్మాన్ని దేశవ్యాప్తింగా వ్యాప్తి చేస్తూ, మరో పక్క జనసంఘ్ వ్యవస్థాపకులలో ఒకరిగా హిందుత్వాన్ని సనాతన ధర్మాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేయడం ద్వారా హిందూ సమాజానికి ఎనలేని సేవ చేశారాయన అంటూ గుర్తు చేశారు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి.ఈ కార్యక్రమంలో వరంగల్ నర్సింగ్ అశోక్ రమేష్ శేఖర్ హర్జీత్ సింగ్ సందీప్ సింగ్ కుమార్ వెంకటేష్ సాయి ముదిరాజ్ సాయి చరణ్ భీమ్ రావు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా

# పోతుల హరిబాబు రెడ్డి నియామకం

- భారతీయ జనతా మజ్దూర్ సంఘ్



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్, పోతుల హరిబాబు రెడ్డి ను (బీజేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు.జాతీయ అధ్యక్షులు వారి ఆదేశాల అనుసారం భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి వేలూరి సంతోష్ గుప్తా పోతుల హరిబాబు రెడ్డి కి నియామక పత్రాన్నీ అందచేసారు.ఈ సందర్భంగా పోతుల హరిబాబు రెడ్డి మాట్లాడుతూ వ్యవస్థీకృత మరియు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మరియు వారి కుటుంబాలకు ఎల్లవేళలా తోడుగా ఉంటూ వారికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు వారికి చేరేలా తన వంతు కృషి సహాయం ఎల్లపుడు చేస్తానని శపథం చేశారు. తన పైన విశ్వాసం ఉంచి తనకు (బీజేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గౌరవనీయులైన బీజేఎంఎస్ జాతీయ అధ్యక్షులు శ్రీ శాంత్ ప్రకాష్ జాటవ్ నియమించినందుకు, నాకు ఈ అవకాశం కల్పించిన జాతీయ కార్యదర్శి వేలూరి సంతోష్ గుప్తా కి మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లగని శ్రీనివాస్ రావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

## ప్రకృతి స్వరూపంమైన మహాశక్తియే

# "మహాలక్ష్మి"

## శరన్నవరాత్రుల్లో ఐదవ రోజు



నవరాత్రులలో భాగంగా నేడు అమ్మవారు మహాలక్ష్మీ రూపంలో దర్శనమిస్తున్నారు. ఈ మహాలక్ష్మి అలంకారానికి విశిష్టత, ప్రాముఖ్యతలు ఉన్నాయి. హిందు సంప్రదాయంలో మహలక్ష్మి దేవి సంపద, అదృష్టం, శ్రేయస్సు, సౌభాగ్యానికి అధిదేవత. శ్రీ విష్ణువు యొక్క భార్య అయిన లక్ష్మీదేవి విశ్వ సృష్టి, స్థితి, లయలలో ఆయనకు తోడుగా ఉంటుందని పురాణాల వచనం. తరచుగా ఈమెను సముద్రపు పుత్రికగా, ప్రకృతి స్వరూపంగా భావిస్తారు. మహాలక్ష్మికి శ్రీ దేవి, భూ దేవి, నీలాదేవి అనే మూడు ప్రధాన రూపాలు ఉన్నాయి, అలాగే ఆదిలక్ష్మి, ధనలక్ష్మి వంటి ఎనిమిది రూపాలు (అష్టలక్ష్ములు) కూడా ఉన్నాయి. సిరిసంపదలకు, సౌభాగ్యానికి, సుఖ సంతోషాలకు, సంతానానికి, ధైర్య సాహసాలకు, విజయానికి హలక్ష్మి అధిదేవత. భృగు పుత్రిక అయిన లక్ష్మి దుర్వాసుని శాపవశమున క్షీర సాగర మథన సమయంలో ఉద్భవించింది. జైన మతంలో కూడా మహాలక్ష్మి తన భక్తులను కష్టనష్టాల నుండి కాపాడి వారికి సిరిసంపదలను కలుగజేసిందని ఇతిహాసాల్లో పేర్కొన్నాయి. హిందూ మతంలో వైదిక కాలం నుండి లక్ష్మీదేవి ఆరాధన జరుగుతున్నదనడానికి ఆధారాలున్నాయి. ఋగ్వేద కాలంలో అదితి, రాకా, పురంధ్రి మొదలగు దేవతలను మాతృమూర్తులుగా ఆరాధించారు. అధర్వణ వేదం సినీవాలి అనే దేవతను విష్ణుపత్నిగా నుతించింది. వీరిలో ఏ దేవత లక్ష్మీదేవికి మాతృరూపమో స్పష్టత లేదు. లక్ష్మీదేవి గురించి వివిధ గాథలు పురాణాలలోను, ఇతిహాసాలలోను ఉన్నాయి. శ్రీ మహా విష్ణువునకు సృష్ట్యాది నుండి లక్ష్మి తోడుగానే ఉన్నదని, ఆమె నిత్యానపాయిని ఎన్నడు విడివడనిది అని అర్థం. లక్ష్మీనారాయణులు వేరు వేరు కారని అని శ్రీవైష్ణవ సంప్రదాయంలో చెబుతారు.సృష్ట్యాదిలో దేవి (మహాశక్తి) సృష్టిని పాలించడానికి విష్ణువుకు తోడుగా ఉండమని లక్ష్మిని ప్రసాదించిందని దేవీ భాగవతంలో చెప్పబడింది. ఒకమారు లక్ష్మి విష్ణువు నుండి వేరు కావడం వలన విష్ణువు శక్తి హీనుడయ్యాడు. అప్పుడు బ్రహ్మ ఆనతిపై భృగు మహర్షి తపస్సు చేయగా లక్ష్మి భృగువు, ఖ్యాతిల కుమార్తెగా జన్మించింది. ఆమెను భృగువు విష్ణువుకు ఇచ్చి పెళ్ళి చేశాడు. కనుక లక్ష్మిని భార్గవి అని కూడా అంటారు.తరువాత ఒకమారు దూర్వాసుని శాపకారణంగా లక్ష్మి వైకుంఠాన్ని వీడి పాల సముద్రంలో నివసించసాగింది. అమృతం పొందాలని దేవతలు రాక్షసులు పాలసముద్రన్ని మంధర పర్వతాన్ని కవ్వంగా చేసి వాసుకిని కవ్వపు త్రాటిగా చేసి చిలకడం ప్రారంభించారు. ఆ సమయంలో పాల సముద్రం నుండి కామధేనువు, ఐరావతం, కల్పవృక్షం మొదలైన వాటితో లక్ష్మిదేవి అవతరించింది. పాలసముద్రలో నుండి జనించింది కనుక ఆమె సముద్రరాజ తనయ అయ్యింది. ఆమెతో బాటే జన్మించిన చంద్రుడు లక్ష్మికి సహోదరుడయ్యాడు. ధనాధి దేవత అయిన ఈ దేవిని శ్రీమహావిష్ణువు పత్నిగా స్వీకరించాడు. విష్ణువు శక్తికి, మాయకు కారణం ఆయనకు లక్ష్మి తోడుండడమే అంటారు. భూదేవి కూడా లక్ష్మికి మరో అంశ అని చెబుతారు. దేవీ మహాత్మ్యంలో మహాశక్తియే మహాలక్ష్మిగా చెప్పబడింది. ఆమెను అష్ట భుజ మహాలక్ష్మిగా వర్ణించారు. విష్ణువు అవతారాలతోబాటు లక్ష్మి కూడా అవతరిస్తుందని చెప్పబడింది. రామావతారంలో సీతగా, కృష్ణావతారంలో రుక్మిణిగా, కలియుగంలో వెంకటేశ్వర స్వామికి తోడు అలమేలు మంగగా లక్ష్మి విష్ణువుకు తోడై ఉంది.

ప్రజాప్రశ్న
హైదరాబాద్ శుక్రవారం 26, సెప్టెంబర్ 2025

# కడసారి "కోసా"కి కన్నీటి వీడ్కోలు

- ఎర్రబారిన అశ్రునాయనాలతో అంతిమయాత్ర
- ప్రజాసంఘాలు, విప్లవ అభిమానుల, రాజకీయ నాయకుల నివాళి
- ఎర్ర జెండాలతో ఎర్రబారిన గోపాలరావుపల్లె
- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హాజరైన విప్లవ అభిమానులు





**(దుర్గం విజయ్ బాబు- ప్రశ్న న్యూస్ సిరిసిల్ల బ్యూరో)** మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు కడారి సత్యనారాయణ రెడ్డి మరణంతో రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లెలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కడారి సత్యనారాయణ రెడ్డి మృతదేహం స్వగ్రామం చేరడంతో పలు పార్టీలు, ప్రజాసంఘాలు, నాయకులు కడారి సత్యనారాయణ రెడ్డి (కోసా) స్వగ్రామంలో బుధవారం నివాళులు అర్పించారు. ప్రజా సంఘాల నాయకులు గాది ఇన్నయ్య, విరసం కార్యదర్శి పాణి, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ నాయకురాలు పద్మతో పాటు సిపిఐ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు సత్యనారాయణ రెడ్డి(కోసా) కి నివాళులు అర్పించి ఆయన ప్రజల కోసం చేసిన త్యాగాన్ని కొనియాడారు. ప్రజా కళామండలి కళాకారుల విప్లవ పాటలు గోపాల్ రావు పల్లెలో మారుమోగాయి. ఈ సందర్భంగా గాదే ఇన్నయ్య తో పాటు, పౌర హక్కుల సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేసిన హత్యాకాండ అని, బూటకపు ఎన్కౌంటర్ లో సత్యనారాయణ రెడ్డి(కోసా)ని చిత్రహింసలు చేసి కాల్చి చంపారని ఆరోపించారు. ముమ్మాటికి ఇది ప్రభుత్వం చేసిన హత్య అన్నారు. అంచలంచెలుగా ప్రజా పోరాటాలలో నాలుగు దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాలలో పని చేస్తూ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి స్థాయికి ఎదిగారని అన్నారు. ద్రోహులు ఇచ్చిన సమాచారంతో కామ్రేడ్ కడారి సత్యనారాయణరెడ్డి(కోసా) తోపాటు మరో కేంద్ర కమిటీ సభ్యులు రాజు ను చత్తీస్ గడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ సరిహద్దుల్లో బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చి చంపారని ఆరోపించారు. విప్లవ అభిమానులు కడసారి కన్నీళ్ళతో జోహార్లు అర్పించారు. గ్రామస్తులు కడారి సత్యనారాయణ రెడ్డి (కోసా)కి పూర్వం గ్రామంతో ఉన్న సంబంధాలను గుర్తు చేసుకొని కంటతడి పెట్టారు. గోపాల్ రావు పల్లి గ్రామం ఎర్రజెండాలతో రెపరెపలాడింది. ప్రజా కళామండలి కళాకారులు విప్లవ గీతాలు ఆలపించి కడారి(కోసా)కి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో భారత్ బచావో జాతీయ అధ్యక్షులు ఇన్నయ్య, విరసం నాయకులు పాణి, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ నాయకురాలు పద్మ కుమారి భారీ సంఖ్య లో విప్లవ అభిమానులు పాల్గొన్నారు.

### "కోసా" కడదాక పోరు లోనే

గోపాల్ రావు పల్లె గ్రామానికి చెందిన కడారి సత్యనారాయణ రెడ్డి (కోసా)నాలుగు దశాబ్దాల క్రితం పెద్దపల్లి లో ఐ.ఐ.టి చదువుతూ ఆనాటి రాడికల్స్ ఉద్యమం వైపు ఆకర్షితుడై పీపుల్స్ వార్ పార్టీలో పనిచేస్తూ అంచలు అంచలుగా ఎదుగుతూ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగారు. ఇటీవల పరిణమాల నేపద్యంలో "కోవర్ట్" ఆపరేషన్ ద్వారానే" కోసా"ను హతమార్చినట్లు ప్రచారం జరుగుతుంది. నాలుగు దశాబ్దల క్రితం ఉన్న ఊరు, కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాలను వదులుకొని ప్రజలే తన ఆత్మీయులుగా భావించి అజ్ఞాతంలోకి వెళ్లిన కడారి సత్యనారాయణరెడ్డి , అలియాస్ కోసా, అలియాస్ బుచ్చన్న, సాదు పేర్లతో పనిచేసినట్లు తెలుస్తోంది. నాలుగు దశాబ్దాలలో ఒక్కసారి కూడా తాను పుట్టి పెరిగిన ఊరు, కడసారి తల్లిదండ్రుల చూపు కోసం కూడా ఇటువైపు రాలేదు. గోపాల్ రావుపల్లే గ్రామస్తులు మాత్రం కడారి సత్యనారాయణ రెడ్డి గ్రామస్తులతో కలుపుగోలుగా ఉండేవాడని ఆ తరం వాళ్లు చెబుతుంటారు.

### కడారి సత్య నారాయణరెడ్డి (కోసా) విద్యాభ్యాసం

కడారి సత్యనారాయణ రెడ్డి తండ్రి వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు కావడంతో ఎల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఉండేవారు.

అందువల్ల సత్యనారాయణ రెడ్డి అదే పాఠశాలలో చదువుకున్నాడు. చదువులో చురుకుగా ఉండడంతోపాటు ఆలోచన విధానం చాలా బాగుండేదని తనతో చదువుకున్న మిత్రులు తెలిపారు. 1972-1973 ఎల్లారెడ్డిపేట పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశాడు. 1973-1974 ఇంటర్ ఫస్టియర్ 1974-1975 సెకండ్ ఇయర్ పూర్తి అయిన తర్వాత ఐటీఐ చేసి మూడు, నాలుగు నెలలు ఇంటి వద్ద ఉన్న తర్వాత కేశ రామ్ సిమెంట్ ఫ్యాక్టరీలో అప్రెంటిస్ చేసి ఉద్యోగం చేశాడు. కార్మిక సంఘంలో చురుకుగా పాల్గొనేవాడు.

మేనేజర్ హత్యకు గురి కావడంతో కడారి సత్యనారాయణరెడ్డి జైలు పాలయ్యాడు. జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత 1980 ఏప్రిల్ వరకు కుటుంబ సభ్యులతో ఉండి తరువాత తనకు సంబంధించినటువంటి ఆనవాళ్లు ఏవీ లేకుండా చేసి వెళ్లిపోవడం జరిగిందని తన సోదరుడు కర్ణాకర్ రెడ్డి తెలిపారు.

## జగిత్యాల రూరల్ ఎస్సై సదాకర్ ను కలిసిన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ సంజయ్ రెడ్డి



**జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా రూరల్ ఎస్సై సదాకర్ ను రూరల్ పోలీస్ స్టేషన్లో తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఇంచార్జీ ఆకుల సంజయ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. జగిత్యాల రూరల్ ఎస్సై సదాకర్ తో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 గురించి చర్చించినట్టు తెలిపారు.

## భక్తి ఆరాధనతో అమ్మవారి కృపకు పాత్రులైన వేములవాడ మహిళలు

- కరీంనగర్ లో ఘనంగా "శ్రీ లలితా పారాయణం" - వేయి కమలాలతో ఆరాధన



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** దేవి నవరాత్రోత్సవాలలో భాగంగా కరీంనగర్ పట్టణంలో ఎన్.టి.పి.సి. మాజీ ఉద్యోగి మధు నాగేందర్ శర్మ %-% మాధవి దంపతుల ఆధ్వర్యంలో వారి నివాసంలో "శ్రీ లలితా పారాయణం" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని బ్రాహ్మణ అనువంశిక మహిళలు అధికసంఖ్యలో తరలి వెళ్లి,అత్యంత భక్తి శ్రద్ధలతో ఒకవేయి కమలాలతో అమ్మవారిని ఆరాధించి, ఘనంగా శ్రీ లలితా పారాయణం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## పండిట్ దీన్ దాయాల్ జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం

- అంత్యోదయ దార్శనికుడు పండిట్ దీన్ దయాల్
- భాజపా అర్బన్ మండలాధ్యక్షులు : బుర్ర శేఖర్ గౌడ్
- ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీ స్థాపక,అంత్యోదయ,ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా వేములవాడ అర్బన్ మండల బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గంట మహేష్, అధికార ప్రతినిధి కర్రె పవన్, కార్యదర్శి సంజీవరెడ్డి, నాయకులు గుండెకర్ల లక్ష్మణ్, ఎర్రం రమేష్, చింతకుంట నరసయ్య, బొల్లు తిరుపతి యాదవ్, వేముల నాగరాజ్, ఎర్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ మండల భాజపా అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ, "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే దృఢమైన ఉదాహరణ. ఆయన చేసిన ఆర్థిక, సామాజిక సంకల్పాలు, అంత్యోదయ భావన మన సమాజంలో మోడల్‌గా నిలుస్తాయి. యువత ఈ దిశగా అడుగులు వేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా నాయకులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ భావనలను, ఆయన మనవాళ్ల కోసం చేసిన త్యాగాలను గుర్తుచేసి, ప్రజల్లో స్ఫూర్తి కలిగించేలా ఉద్దేశించారు.

## ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన ఖదీర్ ఖాన్ ప్యానెల్



**ఓయూ(ప్రశ్న న్యూస్)** ఉస్మానియా యూనివర్సిటీ లోని నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష అభ్యర్థి ఖాదీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. ఈనెల 27న ఓయూ లో నాన్ టీచింగ్ ఉద్యోగుల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓయూలోని నాన్ టీచింగ్ ఫంక్షన్ హాల్లో ఎన్జీవోస్ అసోసియేషన్ మేనిఫెస్టో రిలీజ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు తమ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్ష అభ్యర్థి ఖదీర్ ఖాన్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్ మాట్లాడుతూ ఓయూ లోని నాన్ టీచింగ్ ఉద్యోగులు హెల్త్ కార్డులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తమ ప్యానెల్ ను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే హెల్త్ కార్డు సమస్యతోపాటు, సిపిఎస్, ఓపిఎస్ పెన్షన్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైస్ ప్రెసిడెంట్ గా సుధీర్ కుమార్, జనరల్ సెక్రటరీగా వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మల్లేష్, సెక్రటరీలుగా వసీం నరసింహ సుధాకర్, ట్రెజరర్ నర్సింగ్ రావు లను గెలిపించాలని కోరారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం - ఆర్ఎస్ఎస్ లక్ష్యం

- విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి : ఆయాచితుల లక్ష్మణ్ రావు - వేములవాడ లో ఘనంగా "రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్" శతాబ్ది ఉత్సవాలు




**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని త్రినేత్ర ఫంక్షన్ హాల్లో గురువారం "రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్" (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలలో భాగంగా వేములవాడ ఖండ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విధ్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణ రావు హాజరై ప్రధాన వక్తగా వ్యవహరించారు. అతిథి ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, వివిధ రంగాల్లో దేశభక్తి, హిందుత్వ ఆధారిత కార్యకలాపాలను కొనసాగిస్తున్నదని పేర్కొన్నారు.

హిందువుల ఐక్యత, హిందుత్వ జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, వివిధ మతాల సమన్వయం సృష్టించడం ముఖ్య లక్ష్యాలు అని తెలిపారు. దేశ అభివృద్ధికి హిందువులు పంచ పరివర్తనలో పాల్గోవాలి సామాజిక సమరసత, కుటుంబ విలువలు, స్వాధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి కుటుంబంలో పాటించాల్సిందని సూచించారు. ఈ1 కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్, వేములవాడ పట్టణం,పరిసర గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారని ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి తెలిపారు.


## పరిసరాల పరిశుభ్రత మన ఆవశ్యకత

- ఘనంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ ప్రోగ్రాంలో శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు




రాజేంద్రనగర్( ప్రశ్న న్యూస్) పరిసరాల పరిశుభ్రత మన ఆవశ్యకత కావాలని శంషాబాద్ పురపాలక కమిషనర్ సుమన్ రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో గురువారం స్వచ్ఛతాహి సేవ 2025లో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్తాఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ ప్రోగ్రాం లో భాగంగా భాగంగా పురపాలక సిబ్బందితో కలిసి సామూహిక క్లినిక్ డ్రైవ్ చేపట్టారు. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో పురపాలక ఉద్యోగులు సిబ్బంది చీపుర్లు పట్టి వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ సుమన్ రావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలన్నారు. అపరిశుభ్రంగా ఉండడం వల్ల మనం ఎన్నో అనారోగ్యాల పాలు కావలసి వస్తుందని కాబట్టి మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎలాంటి వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి అంది షరీఫ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్ రాములు జూనియర్ అసిస్టెంట్ బిల్ కలెక్టర్లు నగర దీపికలు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు రవాణా సౌకర్యాలు కల్పించాలి: సిపిఎం ధర్నా



చర్లపల్లి (ప్రశ్నన్యూస్) చర్లపల్లి రైల్వే స్టేషన్ టెర్మినల్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ 480 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రధాని జనవరిలో ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే రైల్వే స్టేషన్‌కు తగిన రహదారి కనెక్టివిటీ, ప్రజా రవాణా సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైలు టికెట్ కంటే స్టేషన్ చేరుకునేందుకు ఖర్చు ఎక్కువ అవుతోందని ఎద్దేవా చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌కి పలక్‌నామా, లింగంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్, మేడ్చల్ ప్రాంతాల నుంచి ఎంఎంటీఎస్ రైళ్లు నడిపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఘట్కేసర్, లింగంపల్లి నుంచి రోజుకు ఒక్కో ట్రిప్ మాత్రమే నడవడం, ప్రజా రవాణా డొల్లతనానికి నిదర్శనమని అన్నారు. ఎంఎంటీఎస్ రాకపోకలకు ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారుప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని, స్టేషన్ సమయాలకు సరిపడా బస్సులను నడపాలని, మెట్రో రైలు విస్తరణ పనులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరగా ప్రారంభించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రహదారి విస్తరణ చేసి స్టేషన్ కనెక్టివిటీ మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కోమటి రవి, ఎం.వినోద మాట్లాడుతూ భారతీయ రైల్వేను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా పనిచేస్తోందని ఆరోపించారు. ప్రైవేటీకరణ పేరుతో ఇప్పటి వరకు ఒక్క కొత్త లైన్ కూడా నిర్మించలేదని, పాత లైన్లపైనే ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.శంకర్, ఎన్.సబితా, సీనియర్ నాయకులు జి.యాదగిరి రావు, శ్రీమన్నారాయణ, సోమయ్యచారి, శరత్, పి.గణేష్, ఎమ్మెస్ రావు, సఫియా సుల్తానా, దుర్గయ్య, జీవీరావు, సిహెచ్ లీలావతి, బి.నరసింగరావు, డి ప్రభాకర్, సిహెచ్ అశోక్, మణికంఠ, టి.నరసింహ, ఆదామ్, రవీందర్ రెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యునికి రోగుకి మద్య నమ్మకమొున
# బందమే పార్మసిస్ట్ వృత్తి
**- డాక్టర్. అజయ్ కుమార్**






**సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్)** వైద్యరంగానికి పార్మసిస్ట్ లు వెన్నెముఖ లాంటి వారిని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ కార్యాలయ ఆవరణలో ఫార్మసిస్ట్ ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వేడుకలలో ముఖ్య అథితిగా పాల్గోన డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతు పార్మసిస్టు వృత్తి ఎంతో భాధ్యతాయుతమైన దని, వీరి సేవలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నాయని అన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు సోమమల్లన్న మాట్లాడుతు కొత్తగా రూపొందిస్తున్న స్టాఫ్ పాటర్న్ విషయంలో శాస్త్రీయ, వాస్తవ అవసరాలకు అనుగుణంగా ఫార్మాసిస్ట్ ల సంఖ్య ఉండాలని కోరారు. విస్తరిస్తున్న ఫార్మా రంగానికి అనుగుణంగా ఫార్మాసిస్ట్ ల ఉద్యోగ సౌకర్యాలు పెరగడం లేదని అన్నారు. ఫార్మసిస్ట్ అంటే వైద్యునికి, రోగికి మధ్య నమ్మకమైన బంధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ ఫార్మసిస్ట్ సంఘం అధ్యక్షుడు పరాబ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామారావు, పాండు, మైఖేల్, అమృత రావు, నర్సింహులు, సెల్వరాణి,శిరీష,హయగ్రీవ చారి, బోగ శ్రీనివాస్, సురేష్,ప్రభాకర్ రెడ్డి తో పాటు వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో ఫార్మసిస్ట్ లు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణలో పార్మసిస్ట్లది కీలక పాత్ర




**మలక్ పేట్(ప్రశ్న న్యూస్)** పార్మసిస్ట్ వృత్తి ఎంతో భాధ్యతాయుతమైందని మలక్ పేట్ ఏరియా హస్పిటల్ గ్రేడ్ 1 పార్మసిస్ట్ వీరేశ్ బాబు అన్నారు. ప్రపంచ పార్మసిస్ట్ దినోత్సవ సందర్భంగా మలక్ పేట్ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అయన మాట్లాడుతు రోగికి వైద్యులు సూచించే వైద్యానికి అనుగుణంగా చికిత్సలు అందించడం వంటి గురుతర భాద్యత పార్మసిస్ట్ పై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న తోటి పార్మసిస్ట్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్మసిస్ట్ లు రమనేశ్వరి, నలిని, వైష్ణవి, మాధవి తదితరులు పాల్గోన్నారు.

## గ్రూప్1 ఫలితాలను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం..
**- గోపిశెట్టి సుస్మితకు ఎంపీడీవో ఉద్యోగం**



తల్లాడ, సెప్టెంబర్ 25 (ప్రశ్నన్యూస్) రాష్ట్ర ప్రభుత్వం గ్రూపు 1 సర్వీసుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి సుస్మిత ఉద్యోగంకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రభుత్వం మార్కుల ఆధారంగా పోస్టులను ప్రకటించనున్నారు. ఈ మేరకు ఆమెకు ఎంపీడీవో ఉద్యోగం వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. చిన్ననాటి నుండి ఎంతో కటోర శ్రమతో చదివిన ఆమె గ్రూప్ వన్ ఉద్యోగానికి ఎంపికైంది. తల్లాడ పట్టణానికి చెందిన సుస్మితకు ఉద్యోగం రావడం పట్ల తల్లిదండ్రులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతులకు, కుమారుడు గోపిశెట్టి సుశ్రీత్ కు, పలువురు ప్రజా ప్రతినిధులు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## కృషి పట్టుదల, నిరీక్షణ 5 సంవత్సరాల అనంతరం గ్రూప్ వన్ విజయం



తల్లాడ, సెప్టెంబర్ 25 (ప్రశ్నన్యూస్) : ఇటీవల ప్రకటించన గ్రూప్ వన్ ఫలితాలలో తల్లాడకి చెందిన చింతా రాహుల్ని, డిఎస్పి ఉద్యోగం వరించింది, మొదటి నుండి చదువులో చురుకుగా ఉండేవాడు 1నుండీ 4వ తరగతి వరకు యూనివర్సల్ విద్యాలయం లో ,5వతరగతి నుండి ఖమ్మం కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్మీడియట్ హైదరాబాద్ నారాయణ కాలేజీ లో బీటెక్ మల్లారెడ్డి కళాశాలలో చదివి,సివిల్ సర్వీస్ లక్షంగా ఢిల్లీ వాజీరామ్ లో కోచింగ్ తీసికొని మూడు సార్లు యుపిఎస్సి ఎగ్జామ్ అట్టెంప్ట్ ఇచ్చినా ఫలితం రాలేదు ,ఇటీవల నిర్వహించిన గ్రూప్ వన్ ఎగ్జామ్ రాసి విజయం సాధించాడు. అంతిమ లక్ష్యం సివిల్స్ అని తెలియజేయసాడు.

# సచివాలయంలో బతుకమ్మ వేడుకల శోభ







**సచివాలయం(ప్రశ్న న్యూస్)** తెలంగాణ కీర్తి కిరీటంలో మకుటమైన బతుకమ్మ వేడకలలో భాగంగా గురువారం నాడు డాక్టర్. బి.అర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ప్రాంగణం బతుకమ్మ వేడుకలతో కళకళలాడింది. రాష్ట్ర వ్యాప్తంగా దసరా పండగ శోభ వెల్లివిరుస్తున్న వేళ, సచివాలయ మహిళా ఉద్యోగులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా రంగురంగు పూలతో ఆకర్శనీయంగా పేర్చిన బతుకమ్మల చుట్టు సంప్రదాయబద్దంగా బతుకమ్మ పాటలతో ఆడి పాడి సందడి చేసారు. దీంతో ప్రతి నిత్యం ప్రభుత్వ కార్యక్రమాలతో హడావుడిగా ఉండే, ప్రభుత్వానికి గుండె కాయ వంటి సచివాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ బతుకమ్మ సంబరాలలో రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడడంతో మహిళా ఉద్యోగులు మరింత ఉల్లాసంగా, ఉత్సాహంగా వేడుకలలో సందడి చేసారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి. అనిత రామచంద్రన్, సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గోన్నారు.

మంత్రులు ఉన్నతాధికారులు, ఉద్యోగులు అంతా కలిసి బతుకమ్మ ఆడటం సచివాలయంలో ఐక్యతకు, సంతోషానికి ప్రతీకగా నిలిచింది. సచివాలయంలో నిర్వహించిన తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాని ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలతో సచివాలయ ఉద్యోగులకు పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా, పండుగ స్ఫూర్తిని నింపాయి.





## తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం : ఎస్పీ అశోక్ కుమార్
- పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి
- పోలీస్ కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
- జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు జగిత్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై వేడుకలను ప్రారంభించారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ అని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని మరియు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు. మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు. అలాగే అందంగా, సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు వెంకటరమణ ,రఘు చందర్, రాములు , ఏ ఓ శశి కళ, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు కిరణ్ కుమార్ ,వేణు, సైదులు, ఎస్సై లు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు



**తల్లాడ, సెప్టెంబర్ 25 (ప్రశ్నన్యూస్) :** మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొట్టేటి బ్రహ్మారెడ్డి, సంధ్యారాణి దంపతుల కుమారుడు వెంకటరామిరెడ్డి పంచల వేడుక, కుమార్తె ప్రత్యూష రెడ్డి పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం తల్లాడ పట్టణంలోని జిఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వర రావు, ఐలూరి బాబురెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, వడ్డే రామారావు, కేతేపల్లి భాస్కరరావు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## నేడు టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా
# 3వ మహాసభలు
**- మహాసభల జయప్రదంకై జర్నలిస్టులు భారీగా తరలిరావాలి**
**- రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న**



రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్)నేడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు శుభం గార్డెన్ లో జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్లూజేఎఫ్)రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలకు జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులంతా భారీగా తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని రాజేంద్రనగర్ ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న పిలుపునిచ్చారు. గురువారం ఆయన రాజేంద్రనగర్ లో మాట్లాడుతూ.... జిల్లాలో ఫెడరేషన్ 3వ మహాసభలను అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. మహాసభలకు జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుంచి సుమారుగా 500 మంది జర్నలిస్టులు హాజరవుతున్నారన్నారు.జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వం కల్పించాల్సిన సౌకర్యాలు, జర్నలిస్టులకు గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా , అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్లు,ఇండ్ల పట్టాలు, పెన్షన్లు తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కై జర్నలిస్టులంతా మహాసభలకు తరలివచ్చి జర్నలిస్టుల సత్తా ఏంటో, జర్నలిస్టుల ఐక్యతను ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర నాయకులు,పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నారన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా టీ డబ్ల్యూ జే ఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక జరుగుతుందన్నారు. ఈ మహాసభల విజయవంతం చేసేందుకు టి డబ్ల్యూ జేఎఫ్ సభ్యులు , ఆసక్తి ఉన్న జర్నలిస్టులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఇలిటం బుచ్చన్న కోరారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి బట్టలు అందజేసి
# ఓదార్యం చాటుకున్న ప్రశాంత్ గౌడ్



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) బతుకమ్మ , దసరా పండుగ సందర్భంగా సిరిసిల్ల పట్టణం 9వ వార్డు సర్ధాపూర్ పారిశుద్ధ్య సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేసిన కాంగ్రేస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్.తన స్వంత ఖర్చులతో మున్సిపల్ కార్మికులకు ఐదుగురికి చీరలు, దుస్తులు పంపిణీ చేసి ఓదార్యం చాటుకున్న గంభీరావుపేట ప్రశాంత్ గౌడ్. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుధ్ధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జతనం యాదయ్య, రాములు, మేకల కనకయ్య, రాజనర్సు, పవన్, పరిశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఎక్ దిన్ ఎక్సాత్ ఎక్ గంట కార్యక్రమం

నాగారం(ప్రశ్న న్యూస్) నాగారం మున్సిపాలిటీలో శుభ్రతా దినోత్సవం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "ఎక్ దిన్, ఎక్సాత్, ఎక్ గంట" శుభ్రతా కార్యక్రమం లో భాగంగా, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్రూమ్ కాలనీలో ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మున్సిపాలిటీ సిబ్బంది, కాలనీవాసులు సమిష్టిగా పాల్గొని ఉదయపు శ్రమతో పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,"ప్రజల భాగస్వామ్యం శుభ్రతలో ఎంతో కీలకమైనది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో శుభ్రతపై అవగాహన పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనడం ద్వారా మన వాతావరణం మెరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు,మేనేజర్ సురేష్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రదీప్, ఎ.బాబు,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈసారైనా బతుకమ్మ చీరలు అందేనా.?

- ఒక్క చీర ఇస్తే చాలు రెండు అవసరమా.?
- స్వయం సహాయక సంఘాల మహిళలకే అని ప్రచారం
- సభ్యులుగా లేని మహిళ పరిస్థితి ఏంటి.?
- ఆడపడుచులకు ఇవ్వకుంటే ప్రభుత్వంపై వ్యతిరేకత తప్పదా.?
- ఇలాంటి పథకాల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదుగా.?






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే పథకాలు ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ఉండాలి కానీ ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో ప్రభుత్వమిచ్చే ప్రతి పథకం వెనుక ఓటు బ్యాంక్ కోసమే అన్నట్లు మారింది పరిస్థితి. తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ ఇచ్చిన ప్రతి పథకంలో రాజకీయ స్వార్థం తప్ప ప్రజలకు ప్రయోజనాలు లేవు అనడంలో సందేహం లేదు. తెలంగాణలో దసరా పండుగ అత్యంత వైభవంగానిర్వహిస్తారు. ఈ పండుగకు ముందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటారు. సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్న తెలంగాణలో బతుకమ్మకు ఓ ప్రత్యేకత ఉంది. కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా మహిళలందరూ కలిసికట్టుగా బతుకమ్మ వేడుకలలో పాల్గొంటారు. దీని ప్రాముఖ్యతను గమనంలోకి తీసుకున్న నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలందరికీ బతుకమ్మ వేడుకలకు ముందు చౌక దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేసింది. అయితే చీరలు అసలు నాణ్యత లేవని మహిళల నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. అసలు మహిళలకు ఈ పథకం ఇవ్వవలసిన అవసరమే లేకుండే కానీ మహిళల ఓటు బ్యాంకు కోసం కెసిఆర్ ఇచ్చిన పథకాలలో ఇదొక పనికిరాని పథకం అన్న ఆరోపణలు ఉన్నాయి. నాటి కెసిఆర్ ప్రభుత్వం నాసిరకంగా ఉన్న కూడా ప్రతి మహిళకు చీర చేరే విధంగా చర్యలు తీసుకుంది. 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారం చేపట్టిన తర్వాత వచ్చిన మొదటి బతుకమ్మకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిగిలిపోయిన చీరలను గ్రూప్ సభ్యులకు పంపిణీ చేసింది. దీంతో మహిళల్లో అసంతృప్తి వచ్చింది, ఈ విషయాన్ని అంతగా ప్రచారం కాకుండా ప్రభుత్వం జాగ్రత్త పడింది. మహిళలకు ప్రభుత్వం చీరలు ఇవ్వకున్న పెద్దగా పట్టించుకునేది కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండో బతుకమ్మ కొద్ది రోజుల్లో జరగనుంది. ఈ సందర్భంగా గత అనుభవాలను గమనంలోకి తీసుకున్న ప్రభుత్వం ఈ సారి బతుకమ్మకు మహిళలకు ఇచ్చే చీరలు నాణ్యతతో కూడిన వాటిని పంపిణీ చేయాలని, ఒకొక్క మహిళకు రెండు చీరలు ఇవ్వాలని అది కూడా స్వయం సహాయక సంఘాల సభ్యులకే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. దానితో సాధారణ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు దాదాపు 50 శాతం మాత్రమే సంఘంలో కొనసాగుతున్నారని మిగిలిన మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా లేరు. ప్రభుత్వ నిర్ణయం మేరకు పంపిణీ జరిగితే 50 శాతం మహిళలు బతుకమ్మ చీరలకు నోచుకోకుండపోతారు. దీంతో వారిలో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం చీరల పంపిణీపై పునరాలోచించి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి గతంలో లాగే చౌక దుకాణాల ద్వారా ఒక్క చీర అయిన పంపిణీ చేయాలని స్వయం సహాయక సంఘాలలో లేని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. మరి ఈ పరిస్థితి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తారో అని మహిళలు వేచి చూస్తున్నారు.

# కేటీఆర్ అరెస్టు ఖాయం

## - పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టు కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన ఆయన, పలు కీలక రాజకీయ అంశాలపై స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "కేసీఆర్, కేటీఆర్ ఇద్దరూ ఫోన్ ట్యాపింగ్ చేసి గత ఎన్నికల్లో గెలిచారు" అని ఆయన ఆరోపించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అంతర్గత విషయాలపైనా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం ప్రస్తుతం ఏఐసీసీ పరిధిలో ఉందని, ఈ విషయంపై అధిష్ఠానమే సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. డీసీసీల ఏర్పాటుపై చర్చించేందుకు గురువారం మధ్యాహ్నం రాహుల్ గాంధీతో సమావేశం జరగనుందని వెల్లడించారు. ఈ భేటీకి ఏఐసీసీ కొత్తగా నియమించిన 22 మంది పరిశీలకులు కూడా హాజరవుతారని చెప్పారు. ఈ పరిశీలకుల బృందం అక్టోబర్ 4న తెలంగాణలో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేస్తుందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# ప్రాంతీయ పార్టీలకే తమ ప్రాంతాలపై ప్రేమ ఉంటుంది

## - హర్యానాలో ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కవిత




రోహ్‌తక్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హర్యానాలో అక్కడి ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. హర్యానాలోని రోహ్‌తక్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్‌డీ) పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఉప ప్రధాని చౌదరి దేవీలాల్ 112వ జయంతి వేడుకల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాంతీయ పార్టీలకే తమ తమ ప్రాంతాలపై ప్రేమ ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇన్నేళ్లుగా పరిపాలన చేస్తున్నప్పటికీ హర్యానా ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఈ దేశంలో, హర్యానాలో రైతు వ్యతిరేక ప్రభుత్వం ఉందని ఆమె మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ఇక్కడ ఐఎన్ఎల్‌డీ అధికారంలోకి రాబోతుందనే విశ్వాసం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. హర్యానా ప్రభుత్వం రైతులకు ఇచ్చే విద్యుత్ ద్వారా వారిపై తీవ్ర భారం మోపే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అదే తెలంగాణలో కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని ఐఎన్ఎల్‌డీ అధినేత అభయ్ సింగ్ చౌతాలా రైతులకు హామీ ఇవ్వాలని కవిత వేదిక పైనుంచి సూచించారు.

# లంచాలు ఇవ్వాలి అక్రమ నిర్మాణం చేయాలి

- పేరుకే సీజ్.. నిర్మాణ పనులు యధాతధం
- కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు కట్ట లేదా
- కార్పొరేటర్లు అధికారులు ఏకమై ప్రభుత్వానికి నష్టం చేస్తున్నారా.?
- కార్పొరేటర్ల పేరు చెప్పి అధికారులు దోచుకుంటున్నారా.? అందుకోసమే చర్యలు లేవా.?
- టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారుల అవినీతికి అడ్డుకునే దమ్ము ప్రభుత్వానికి లేదా.?
- జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ పేరుకే నా ఫిర్యాదులపై స్పందించరా.?







**కాప్రా (ప్రశ్నా న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది, అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అధికారుల, సిబ్బంది ఆదాయం మాత్రం కోట్లకు పడగలెత్తుతుంది. ఇంత తెలిసి ప్రభుత్వం అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ జగన్, ఏసీపి నిర్లక్ష్యంతో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే కనిపిస్తున్నాయని స్థానికులు మడ్డిపడుతున్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలో గోకుల్ నగర్, సూర్య నగర్ నందు అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గోకుల్ నగర్ లో పక్కింటి నెంబర్ 3%-13-%142/70 నందు రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని నాలుగు అంతస్థుల భారీ అక్రమ నిర్మాణం చేస్తున్నారని స్థానికులు అనేక ఫిర్యాదులు ఇచ్చిన కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడం చేస్తున్నారని వాస్తవానికి అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలి లేదా ఇప్పుడు కమిషనర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారము సీజ్ చేయాలి అలాంటివి చేయకుండా అధికారులు మౌనం వహించడం విడ్డూరంగా మారింది. నోడల్ అధికారిగా డిప్యూటీ కమిషనర్లు ఉండి కూడా నిరుపయోగంగా మారింది, చర్యలు తీసుకోవడంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ గా జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన అసలు పట్టించుకోవడంలేదని జోనల్ కమిషనర్ నిర్లక్ష్యం వల్లనే ఆయన పరిధిలో ఉన్న సర్కిలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జోనల్ కమిషనర్లు బాధ్యతారాహిత్యం గా విధులు నిర్వహించడం వల్ల అక్రమ నిర్మాణాలు భారీగా పెరిగిపోతున్నాయి. అక్రమ నిర్మాణాలకు ముఖ్య కారణం జోనల్ కమిషనర్లే అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### పేరుకే సీజ్ నిర్మాణ పనులు యధాతధం..

చర్లపల్లి డివిజన్ పరిధిలో రైల్వే స్టేషన్ ముందు రహదారిపై ఓ భారీ కమర్షియల్ నిర్మాణం చేస్తున్న ఫిర్యాదులు వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు గతంలో పట్టించుకోలేదు. స్థానికుల నుండి అనేక ఫిర్యాదులు వచ్చిన లెక్క కూడా చేయలేదు. దానితో పత్రికలలో పలు కథనాలు రావడంతో పాటు ఉన్నత అధికారులకు మామూళ్ళు అందలేదన్న కోపంతో ఆ భవనాన్ని సీజ్ చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే అధికారులు సీజ్ చేసిన వెంటనే లోపాయికారి ఒప్పందం జరిగిందో.? ఏమో.? సీజ్ చేసిన ఆనవాలు లేకుండా అక్రమ నిర్మాణదారులు సీజ్ చేసిన ఫ్లెక్సీని, వాటికి పెట్టిన పట్టీలను తొలగించి నిర్మాణ పనులు యధాతధంగా చేసుకుంటున్నారు.

ఈ తతంగం అంతా చూస్తూ స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారులకు భారీగా లంచాలు ఇచ్చినారో ఏమో.? అందుకోసమే సీజ్ చేసిన భవనంలో నిర్మాణ పనులు దర్జాగా చేస్తూ రంగులు వేస్తున్నారని ఈ విషయమై స్థానికులు టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కనీస స్పందన లేకపోవడం చూస్తుంటే సర్కిల్ అధికారులకు గట్టిగానే సెటిల్మెంట్ అయి ఉంటదని స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఏది ఏమైనా సీజ్ చేసిన భవనాలకు కూడా అధికారులు లంచాలు తీసుకొని నిర్మాణ పనులకు సైలెంట్ గా అనుమతులు ఇస్తున్నారంటే ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. టౌన్ ప్లానింగ్ భాగంలో లంచాలు ఇస్తే ఎలా అయినా అక్రమ నిర్మాణం చేసుకోవచ్చు అంతా వాళ్లే చూసుకోవడం సర్వసాధారణంగా మారింది. దీనిపై జోనల్ కమిషన, కమిషనర్ కర్ణన్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# భూక్య ప్రకాష్‌కు ఓయూ డాక్టరేట్

## అభినందించిన జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, సిసిపి శ్రీనివాస్, జెడ్ సి రవి కిరణ్



ఓయూ(ప్రశ్న న్యూస్) ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ ఎం.వి. కృష్ణారావు పర్యవేక్షణలో పరిశోధన గ్రంథం పూర్తిచేసినందుకు భూక్య ప్రకాష్ కు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. భూక్య ప్రకాష్ "ఏన్ ఎక్స్పెరిమెంటల్ స్టడీ ఆన్ పెర్ఫార్మన్స్, స్ట్రెస్ స్ట్రెన్ బిహేవియర్ అండ్ మైక్రోస్ట్రక్చరల్ క్యారక్టరిస్టిక్స్ ఆఫ్ ఫైబర్ రిఇన్ఫోర్స్డ్ జియోపాలిమర్ కాంక్రీట్"అనే అంశంపై తన పీహెచ్.డి. పరిశోధన పూర్తి చేశారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం టౌన్‌కు చెందిన కిషన్, చంద్రి దంపతులకు జన్మించిన ప్రకాష్, ఖమ్మంలో బీ.టెక్ పూర్తిచేసి, అనంతరం హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎం.టెక్ అభ్యసించారు. ప్రస్తుతం జిహెచ్ఎంసి సికింద్రాబాద్ సర్కిల్-29, టౌన్ ప్లానింగ్ విభాగంలో న్యాక్ సైట్ ఇంజనీర్‌గా సేవలందిస్తున్నారు. ప్రకాష్ డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సికింద్రాబాద్ జోన్ కమిషనర్ రవికిరణ్, చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, టౌన్ ప్లానింగ్ ఏసిపి పావని, సిపి శ్రీనివాస్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. తన డాక్టరేట్‌ను తల్లిదండ్రులు కిషన్, చంద్రి వారికి అంకితం చేస్తున్నట్లు డా. భూక్య ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు, సహ విద్యార్థులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ షెడ్డు ఏర్పాటు పట్టించుకోని కమిషనర్ భాస్కర్ రెడ్డి

- అక్రమ షెడ్ల పై అధికారులు చర్యలు శూన్యం
- అక్రమ నిర్మాణాలను అధికారులే ప్రోత్సహిస్తున్నారని స్థానికుల ఆరోపణలు
- రోజురోజుకి తగ్గుతున్న మున్సిపల్ ఆదాయం పట్టించుకోని ఉన్నతాధికారులు





**నాగారం(ప్రశ్న న్యూస్)** నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమంగా ప్రధాన రహదారికి అనుకొని అక్రమ షెడ్డు నిర్మాణం చేస్తుంటే నాగారం మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నాగారం మున్సిపల్ పరిధిలో రాంపల్లి చౌరస్తా నుండి ఘట్కేసర్ కు పోయే ప్రధాన రహదారి ఆనుకొని అక్రమంగా షెడ్ ఏర్పాటు చేస్తుంటే అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని స్థానికులు ఆరోపించారు. ఈ షెడ్డు నిర్మాణంలో మున్సిపల్ అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టాయి అన్న అనుమానం వ్యక్తం చేస్తూ అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారు అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ముడుపులు ముడితే చర్యలు ఉండవని ముడుపులు ముట్టకుంటే చర్యలు ఉంటాయన్న భావంతో అధికారులు వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై విజిలెన్స్ అధికారులు మౌనం వహించడం ఆచార్యాన్ని కలిగిస్తోంది. మున్సిపల్ కమిషనర్ కు ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానికులు తెలిపారు. అధికారులు అక్రమాలకు పాల్పడడం వల్ల ప్రభుత్వంకు రావలసిన ఆదాయం రోజురోజుకు తగ్గుతుందని ఆదాయంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో మున్సిపల్ ఆదాయం పడిపోయిందని దానిని పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ పెద్ద ఎత్తున నాగారం మున్సిపల్ పరిధిలో చర్చ జరుగుతుంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని స్థానిక అధికారులపై చర్యలు తీసుకొని కబ్జాలకు పాల్పడే వ్యక్తులపై చర్యలు తీసుకొని అధికారులపై బదిలీ వేటు వేయాలని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున కోరుతున్నారు. నాగారం మున్సిపల్ అధికారులు 5 నెలలలో జిహెచ్ఎంసి లో కలవబోతుందని దోచుకున్న వారికి దోచుకున్నంత అన్నట్లు అధికారుల పని తీరు అక్రమ నిర్మాణాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తూ పెద్ద ఎత్తున ముడుపులు దండుకుంటున్నారని స్థానిక ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిని సీరియస్ గా తీసుకొని నాగారం మున్సిపాలిటీలో జరుగుతున్న అనేక అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపించి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల విన్నపం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588